

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 199 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 27 నవంబర్ 2025 | వెల : 4/-



### రేవంత్ రెడ్డి ప్రభుత్వం

### ఏం చేసినా ఒక మిషన్ ఉంటుంది..

# అదే 'కమీషన్'

- హరీశ్ రావు ఎద్దేవా
- కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.50 వేల కోట్ల పవర్ స్కామ్‌కు తెరలేపిందని ఆరోపణ
- పవర్ ప్లాంట్ల ఏర్పాటుతో 30, 40 శాతం కమీషన్లు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శ
- కమీషన్లు ఎలా కొల్లగొట్టాలని మాత్రమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వ్యాఖ్య

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదైనా చేస్తే అందులో ఒక మిషన్ ఉంటుందని, అదే 'కమీషన్' అని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.50 వేల కోట్ల పవర్ స్కామ్‌కు తెరలేపిందని ఆరోపించారు. ఇందులో పవర్ ప్లాంట్ల ఏర్పాటుతో 30, 40 శాతం కమీషన్లు తీసుకునేందుకు - మిగతా3లో

## హైదరాబాద్‌లో సఫ్రాన్

# కొత్త సెంటర్

- తెలంగాణ వృద్ధికి మైలురాయి
- సఫ్రాన్ ఎమ్మార్వో సెంటర్ ప్రారంభం
- హైదరాబాద్‌లో ఏరోస్పేస్ వృద్ధిలో మైలురాయి
- బెంగళూరు-హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలి
- తెలంగాణపై పూర్తి నమ్మకంతో హైదరాబాద్‌ను తమ కార్యకలాపాలకు ఎంచుకున్న సఫ్రాన్ సంస్థకు అభినందనలు
- 1,000 మందికి పైగా నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లకు ఉపాధి
- మన స్థానిక ఎంఎస్ఎంఈలు, ఇంజనీరింగ్ కంపెనీలకు కూడా కొత్త వ్యాపార అవకాశాలు






హైదరాబాద్

శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్‌లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సాఫ్రాన్ నెలకొల్పుతున్న లీప్ ఇంజిన్ ఎమ్మార్వో సెంటర్‌ను ఆన్ లైన్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. రఫేల్ విమానాల్లో ఉపయోగించే ఓ88 ఇంజిన్ కోసం ఏర్పాటు చేస్తున్న కొత్త ఓఖీా యూనిట్‌కు శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. బెంగళూరు- హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ముఖ్యమం రేవంత్ రెడ్డి భారత ప్రధాని మోదీకి - మిగతా3లో



## రూ.19,919 కోట్ల విలువైన నాలుగు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం..

- ఎలక్ట్రికల్ వాహనాలు, రక్షణ రంగానికి కీలకంగా పరిగణించే రూ.7,280 కోట్ల అరుదైన రేర్ ఎర్త్ పర్మనెంట్ మ్యాగ్నెట్ మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ సైతం ఉన్నది.
- పూణే మెట్రో పొడిగింపునకు రూ.9,858 కోట్లు
- దేవభూమి ద్వారక (ఓఖా)-కనాలస్ రైల్వే లైన్ డబ్లింగ్ కోసం రూ.1,457 కోట్లు,
- చైనా ఎగుమతి నియంత్రణలను కఠినతరం చేసిన నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం



## ఢిల్లీలో తీవ్రమవుతున్న వాయు కాలుష్యం..

- నేను వాకింగ్‌కు వెళ్లి ఇబ్బందిపడ్డాను
- ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
- మంగళవారం గంటసేపు వాకింగ్‌కు వెళ్లినట్లు చెప్పిన సీజేఐ
- శ్వాస సంబంధిత సమస్యలు ఎదురయ్యాయని వెల్లడి
- వర్చువల్ మోడ్ విచారణకు అనుమతించాలని సీనియర్ న్యాయవాది విజ్ఞప్తి
- బార్ అసోసియేషన్ అంగీకరిస్తే ఆ దిశగా చర్యలు తీసుకుంటామన్న సీజేఐ

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



- నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు..
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దిశానిర్దేశం
- కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికలు నిర్వహించాలని సూచన
- ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్న ఎన్నికల కమిషనర్

హైదరాబాద్

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని తెలిపారు హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలు, సూచలను జారీచెశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల నియామావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె అన్నారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సందర్భంగా చర్చించారు. అదనపు డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, - మిగతా3లో

## ఎస్ఐఆర్‌ను ఆపలేం, కానీ..

- పలు రాష్ట్రాల్లో ప్రక్రియ కొనసాగుతున్నందున నిలుపుదల చేయలేం
- పిటిషన్లపై విచారణ కొనసాగుతుంది
- "అవసరమని తేలితే ఎన్నికల సంఘాన్ని తేదీ పొడిగించమని ఆదేశించవచ్చు.
- డిసెంబర్ 1వ తేదీలోపు కౌంటర్ దాఖలు చేయాలి
- కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలను సుప్రీం

## మొరాయించిన గూగుల్ మీట్.. వేలాది యూజర్లకు అవస్థలు

- దేశవ్యాప్తంగా నిలిచిపోయిన గూగుల్ మీట్ సేవలు
- మీటింగ్‌లలో చేరలేక వేలాది మంది యూజర్ల ఇబ్బందులు
- 502 ఎర్రర్, సర్వర్ కనెక్షన్ సమస్యలతో అవస్థలు
- సమస్య ఉన్నట్లు అంగీకరించిన గూగుల్





## శబరిమలలో మళ్లీ పెరిగిన రద్దీ

- అయ్యప్ప స్వామి దర్శనానికి 4-5 గంటల సమయం
- శబరిమల సన్నిధానంలో ఇసుకేస్తే రాలనంతగా అయ్యప్ప భక్తులు
- తొలి నాలుగు రోజుల్లో రికార్డు స్థాయిలో భక్తులు దర్శనానికి తరలివచ్చారు
- వారం రోజుల్లో ఆరున్నర లక్షల మంది అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు

# కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి

- సర్పంచ్ ఎన్నికల్లో పోటీపై బీజేపీ సంచలన నిర్ణయం
- స్థానిక ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ
- గత రెండు సంవత్సరాలలో పంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేస్తుంది
- ఉపాధి హామీ పథకం నిధులు కూడా డైవర్ట్ చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌దే
- గ్రామీణ పేదలను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నాయి



హైదరాబాద్

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. వార్డు మెంబర్ స్థాయి నుండి జడ్పీటీసీ వరకు అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేయాలని డిసైడ్ అయింది.ఈ మేరకు పంచాయతీ ఎన్నికలపై ఇవాల బీజేపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో స్థానిక ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని ఈ సందర్భంగా రామచందర్ రావు అన్నారు .ఏ ముఖం పెట్టుకుని ఎన్నికల్లో పోటీ: గత రెండు సంవత్సరాలలో పంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేస్తుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. మీడియాతో మాట్లాడిన ఆయన స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యాచరణను రూపొందించడంపై ఇవాళ సమావేశం నిర్వహించామన్నారు. గ్రామ పంచాయతీలన్ని దివాళా తీసే పరిస్థితికి బీఆర్ఎస్ తీసుకువస్తే దాన్ని కొనసాగించింది కాంగ్రెస్ పార్టీ అని - మిగతా3లో

# ఢిల్లీలో తీవ్రమవుతున్న వాయు కాలుష్యం

దేశ రాజధాని ఢిల్లీలోని వాయు కాలుష్యంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ కాలుష్యం వల్ల తాను కూడా ఇబ్బందిపడ్డానని తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యం ఇటీవల నిత్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్న విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం తాను గంటసేపు వాకింగ్‌కు వెళ్లానని, ఆ సమయంలో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురయ్యాయని వెల్లడించారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్‌కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే కోర్టు ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇటీవల వాయు నాణ్యత సూచీలు దారుణంగా పడిపోయాయని, కాలుష్య తీవ్రత వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఈ నేపథ్యంలో 60 ఏళ్లకు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ వ్యాఖ్యలతో ఏకీభవించారు. అరవై ఏళ్ల వయస్సులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు



తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, తాను కూడా ఇబ్బందిపడుతున్నానని అన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం రెండు వారాల క్రితమే ఢిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని, వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది. దీనిపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ తాను కూడా ఇబ్బంది పడుతున్నానని అన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం రెండు వారాల క్రితమే ఢిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని, వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని లాయర్లకు సూచించింది. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది. ఇదిలావుంటే రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ తీవ్రంగా పడిపోతుండటంతో పర్యావరణ శాఖ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విధులకు హాజరయ్యే సిబ్బందిలో 50 శాతం మంది ఇంటి నుంచే పనిచేయాలని, మిగిలిన సగం మంది మాత్రమే కార్యాలయాలకు రావాలని ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986లోని సెక్షన్ 5 నిబంధన ప్రకారం ఈ ఆదేశాలు జారీచేసింది.

# శబరిమలలో మళ్లీ పెరిగిన రద్దీ

**పథనంతిట్ట:** శబరిమలలో మళ్లీ భక్తుల రద్దీ పెరిగింది. వారం క్రితం మాదిరిగా.. శబరిమల సన్నిధానంలో ఇసుకేస్తే రాలనంతగా అయ్యప్ప భక్తులు కనిపిస్తున్నారు. దీంతో.. అయ్యప్ప స్వామి దర్శనానికి 4-5 గంటల సమయం పడుతోంది. మండల పూజ సీజన్‌లో భాగంగా ఈ నెల 16న శబరిమలలోని అయ్యప్ప స్వామి ఆలయం తలుపులు తెరుచుకోగా.. తొలి నాలుగు రోజుల్లో రికార్డు స్థాయిలో భక్తులు దర్శనానికి తరలివచ్చారు. వారం రోజుల్లో ఆరున్నర లక్షల మంది అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. కోళిక్కోడ్‌కు చెందిన ఓ వృద్ధురాలు రద్దీ కారణంగా శరణ్‌గుత్తి వద్ద మృతిచెందడంతో.. కేరళ హైకోర్టు కల్పించుకుంది. రోజువారీ స్పాట్ బుకింగ్‌లను ఐదు వేలకు పరిమితం చేసింది. భక్తుల దర్శనానికి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు(టీడీబీ) కోర్టుకు చెప్పడంతో.. శనివారం నాటి విచారణ సందర్భంగా స్పాట్ బుకింగ్‌లపై విధించిన ఆంక్షలను తొలగించింది. దీంతో.. ఆదివారం నుంచి స్పాట్ బుకింగ్‌లు పెరిగాయి. నిజానికి రోజుకు 70 వేల మంది భక్తులు దర్శించుకునేలా ఆన్‌లైన్ స్లాట్లు విడుదలవ్వగా.. మండల సీజన్‌తో పాటు.. మకరవిళక్కు వరకు కూడా స్లాట్లు బుక్ అయిపోయాయి. దీంతో.. స్పాట్ బుకింగ్‌కు డిమాండ్ పెరిగింది. ఈ కారణంగా బుధవారం ఉదయం నుంచి శబరిమలలో భక్తుల రద్దీ పెరిగింది. పంపాబేస్ నుంచే భక్తులు కిక్కిరిసిపోయి కనిపిస్తున్నారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో



పంపా వద్ద రద్దీ సాధారణంగా కనిపించినా.. 4 గంటల నుంచి పెరుగుతూ వచ్చింది. దీని ప్రభావం మధ్యాహ్నానికి నీలిమల, శరణ్‌గుత్తి ప్రాంతాల్లో కనిపించింది. నిటారు కొండపై భక్తులు గంటల కొద్దీ వేచిచూసిన దృశ్యాలను 'సాక్షి డిజిటల్' యూట్యూబ్‌లో ఎక్స్‌క్లూజివ్‌గా ప్రచురించింది. నడపందాల్ క్యూలైన్లలో కూడా భక్తులు వందల సంఖ్యలో వేచిచూసిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. భక్తులు శరణ్‌గుత్తి నుంచి సన్నిధానం చేరుకోవడానికి నాలుగు గంటల సమయం పడుతోంది. నడపందాల్ నుంచి 18 మెట్లను ఎక్కడానికి మరో అరగంట.. అక్కడి నుంచి ఫ్లైఓవర్ మీదుగా అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి ఇంకో అరగంట పడుతోందని శబరిమల యాత్రకు వెళ్లిన హైదరాబాద్‌కు చెందిన భక్తులు 'సాక్షి'కి వివరించారు.

## మొరాయించిన గూగుల్ మీట్.. వేలాది యూజర్లకు అవస్థలు



ప్రముఖ వీడియో కాన్ఫరెన్సింగ్ ప్లాట్‌ఫాం గూగుల్ మీట్‌లో బుధవారం మధ్యాహ్నం నుంచి తీవ్ర అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా వేలాది మంది వినియోగదారులు ఆన్‌లైన్ సమావేశాల్లో చేరలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లాగిన్ సమస్యలతో పాటు, చాలామందికి "502 ఎర్రర్" అనే సందేశం కనిపిస్తుండటంతో గందరగోళం నెలకొంది. ఔటేజ్ ట్రాకింగ్ వెబ్‌సైట్ 'డౌన్‌డిటెక్టర్' నివేదిక ప్రకారం, సుమారు 65 శాతం మంది యూజర్లు వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయలేకపోతున్నారు. మరో 33 శాతం మంది సర్వర్ కనెక్షన్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. ఈ సమస్య ప్రధానంగా భారత్‌లోని వినియోగదారులపై ప్రభావం చూపుతున్నప్పటికీ, ఇతర దేశాల నుంచి కూడా కొందరు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ అంతరాయంపై గూగుల్ స్పందించింది. తమ సర్వీసుల్లో సమస్య తలెత్తినట్లు కంపెనీ స్టేటస్ డ్యాష్‌బోర్డులో నిర్ధారించింది. అయితే, సమస్యకు గల కారణాలు, పరిష్కారానికి పట్టే సమయంపై స్పష్టత ఇవ్వలేదు. ఈ సాంకేతిక లోపం కారణంగా ఆఫీస్ మీటింగ్‌లు, ఆన్‌లైన్ క్లాసులు, ఇతర వర్చువల్ కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం కలిగింది. దీంతో చాలామంది ఇతర ప్రత్యామ్నాయ ప్లాట్‌ఫామ్‌ల వైపు చూడాల్సి వచ్చింది.

## ఉగ్రవాదికి ఆశ్రయం నిందితుడి అరెస్ట్

**న్యూఢిల్లీ :** నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు కేసులో ఔఎం మరో నిందితుడిని అరెస్టు చేసింది. దర్యాప్తు సంస్థ తెలిపిన ప్రకారం, ఈ నిందితుడు కారు పేలుడుకు ముందు ప్రధాన నిందితుడు, ఉగ్రవాది ఉమర్ ఉన్ నబీకి సహకరించాడు. అతనికి ఆశ్రయం కల్పించడంతో పాటు అవసరమైన సహాయం అందించాడని అభియోగాలు ఉన్నాయి.ఢిల్లీలో కారు పేలుడు ఘటనలో తాజాగా అరెస్టు అయిన నిందితుడి పేరు షోయెబ్. అతడు హర్యానాలోని ఫరీదాబాద్‌లోని ధౌజ్ గ్రామానికి చెందినవాడు. రెండు వారాల కింద ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటనకు ముందు వరకు నిదింతుడు షోయెబ్ ఉగ్రవాది ఉమర్‌కు తన ఇంట్లో ఆశ్రయం ఇచ్చాడు.

# ఎస్ఐఆర్‌ను ఆపలేం, కానీ..



**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను నిలిపివేయాలన్న పిటిషనర్లకు సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. పలు రాష్ట్రాల్లో ప్రక్రియ కొనసాగుతున్నందున నిలుపుదల చేయలేమని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశాశారు. అయితే పిటిషన్లపై విచారణ కొనసాగుతుందని పేర్కొంటూ కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలను ఆయన ఆదేశించారు.

పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా దాఖలైన పలు పిటిషన్లను బుధవారం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి నేతృత్వంలోని ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ సందర్భంగా.. ఎస్ఐఆర్ విషయంలో రాజకీయ పార్టీలు లేనిపోని భయాందోళనలు కలిగిస్తున్నాయి ఈసీ పేర్కొంది. ఈ క్రమంలో.. కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సర్వోన్నత న్యాయస్థానం డిసెంబర్ 1వ తేదీలోపు కౌంటర్ దాఖలు చేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘాన్ని, ఆ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను వివరణ కోరింది. తదుపరి విచారణను డిసెంబర్ 2వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఎస్ఐఆర్ విషయంలో కేరళ ప్రభుత్వం రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసింది.

ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ వేరుగా పిటిషన్‌లో ఇప్పటికే (నవంబర్ 21వ తేదీన) సుప్రీం కోర్టు ఈసీకి నోటీసులు జారీ చేసింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసేదాకా ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని వేసిన మరో పిటిషన్‌పైనే ఇవాళ సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. డిసెంబర్ 9-11 తేదీల మధ్యలో కేరళలో లోకల్ బాడీ ఎలక్షన్స్ జరగాల్సి ఉంది. తమిళనాడు నుంచి ఎస్ఐఆ ర్‌కు అన్నాడీఎంకే మద్దతుగా అప్లికేషన్‌ను సమర్పించింది. అధికార డీఎంకే సహా అన్ని పార్టీలు వ్యతిరేకిస్తూ పిటిషన్ దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై విచారణను డిసెంబర్ 4వ తేదీకి వాయిదా వేసింది. పుదుచ్చేరి నుంచి ప్రతిపక్ష నేత ఆర్ శివ వేరుగా పిటిషన్ వేశారు. అలాగే..

పశ్చిమ బెంగాల్ నుంచి అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీతో పాటు కాంగ్రెస్ కమిటీ పిటిషన్లు వేసింది. ఈ పిటిషన్‌పై విచారణ డిసెంబర్ 9వ తేదీకి వాయిదా వేసింది. అయితే.. అదే తేదీన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా విడుదల కావాల్సి ఉందని విషయం ధర్మాసనం దృష్టికి వెళ్లగా.. అవసరమైతే ఆ గడువును(డ్రాఫ్ట్ రోల్స్ ప్రచురణ) పొడిగించవచ్చని సీజేఐ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.

"అవసరమని తేలితే ఎన్నికల సంఘాన్ని తేదీ పొడిగించమని ఆదేశించవచ్చు. ఆ తేదీ(డిసెంబర్ 9) కారణంగా కోర్టుకు అధికారమే లేదని చెప్పలేం. కోర్టు ఎప్పుడైనా తేదీ పొడిగించమని చెప్పగలదు" అని అన్నారాయన.

### ఎస్ఐఆర్ ఉద్దేశ్యం

ఎస్ఐఆర్ అనేది ఓటర్ల జాబితా ఖచ్చితత్వం కోసం ఎన్నికల సంఘం చేపట్టే ప్రత్యేక సవరణ ప్రక్రియ. ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో ఇది వివాదాస్పదమై, సుప్రీం కోర్టుకు చేరింది. దీని ఉద్దేశం..

ఓటర్ల జాబితాలో తప్పులు సరిచేయడం

కొత్తగా అర్హులైన ఓటర్లను చేర్చడం

మరణించిన లేదా అర్హత కోల్పోయిన వారిని తొలగించడం

స్థానిక ఎన్నికలు లేదా ముఖ్యమైన ఎన్నికల ముందు జాబితా ఖచ్చితత్వం పెంచడం

ఎస్ఐఆర్ ప్రక్రియలో.. డ్రాఫ్ట్ రోల్స్ ప్రచురణ.. ప్రస్తుత ఓటర్ల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచడం.

అభ్యంతరాలు/సవరణలు స్వీకరణ.. ప్రజలు తమ పేర్లు లేకపోవడం, తప్పులు ఉండడం వంటి అంశాలను తెలియజేయవచ్చు.

ఫీల్డ్ వెరిఫికేషన్.. అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు ధృవీకరిస్తారు.

## రూ.19,919 కోట్ల విలువైన నాలుగు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం..

మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించేందుకు రూ.19,919 కోట్ల విలువైన నాలుగు కీలక ప్రాజెక్టులకు కేంద్రమంత్రి వర్గం బుధవారం ఆమోదముద్ర వేసింది. ఇందులో ఎలక్ట్రికల్ వాహనాలు, రక్షణ రంగానికి కీలకంగా పరిగణించే రూ.7,280 కోట్ల అరుదైన రేర్ ఎర్త్ పర్మనెంట్ మ్యాగ్నెట్ మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ సైతం ఉన్నది. పూణే మెట్రో పొడిగింపునకు రూ.9,858 కోట్లు, దేవభూమి ద్వారక (ఓఖా)-కనాలస్ రైల్వే లైన్ డబ్లింగ్ కోసం రూ.1,457 కోట్లు, బద్లాపూర్-కర్జాత్ మూడు, నాల్గో రైల్వే లైన్లకు రూ.1,324 కోట్లు కేటాయింస్తూ నిర్ణయించారు. రేర్ ఎర్త్ పర్మనెంట్ మ్యాగ్నెట్ మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్టుకు గతంలో అంచనా వేసిన రూ.2500 కోట్ల ప్యాకేజీ కంటే మూడు రెట్లు ఎక్కువ కేటాయించారు. చైనా ఎగుమతి నియంత్రణలను కఠినతరం చేసిన నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. రేర్ ఎర్త్ రా మెటీరియల్‌ను చైనా 60 నుంచి 70శాతం ప్రెసెసింగ్‌లో 90శాతం నియంత్రిస్తుంది. ఈ క్రమంలో ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు కేంద్రం తొలిసారిగా కొత్త ప్రాజెక్టును ఆమోదించింది. ఈ పథకం సింటెర్డ్ %=జ్రూవీ% ఉత్పత్తి కోసం ఇంటిగ్రేటెడ్ తయారీ సౌకర్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యం. ఇందులో రేర్ ఎర్త్ ఆక్సైడ్‌లను వెలికి తీసి చివరకు మ్యాగ్నెట్స్‌గా మారుస్తారు. అయితే, భారత్ ఈ రంగం ఇప్పటికీ పరిమిత నిధులు, సాంకేతిక నైపుణ్యం లేకపోవడం, సుదీర్ఘ ప్రాజెక్ట్ తదితర అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నది. ప్రభుత్వ మద్దతు లేకుండా వాణిజ్య ఉత్పత్తి ప్రస్తుతం సాధ్యం కాదు. మైనింగ్ కారణంగా జరిగే పర్యావరణ నష్టాలు ఈ రంగాన్ని మరింత క్లిష్ట తరం చేస్తాయి. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. భారతదేశంలో ఉపయోగించడానికి రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్‌ను ఎగుమతి చేసేందుకు చైనా ప్రాథమిక లైసెన్సులు జారీ చేసింది. కానీ, భారతీయ కంపెనీలకు ఇంకా లైసెన్సులు జారీ చేయలేదు. ఆక్సైడ్ కోసం భారతదేశ వార్షిక డిమాండ్ సుమారు 2వేల టన్నులు. అనేక ప్రపంచ సరఫరాదారులు కొరత తీర్చడానికి ఆసక్తి చూపుతున్నారు. భవిష్యత్తులో రేర్ ఎర్త్ మూకాల విదేశీ దిగుమతులపై భారత్ ఆధారపడటాన్ని తగ్గించేందుకు సింక్రోనస్ రిలక్టెన్స్ మోటార్లపై అధ్యయనాలకు కేంద్రం నిధులు సమకూరుస్తోంది. ఏప్రిల్‌లో చైనా ఎగుమతి నియంత్రణలను కఠినతరం చేసిన తర్వాత భారత్ సరఫరా గొలుసు అభివృద్ధిని వేగవంతం చేసింది. చైనా-యూఎస్ మధ్య వాణిజ్య ఉద్రిక్తతల మధ్య.. చైనా ఈ 17 కీలక అంశాలను వ్యూహాత్మక ఆయుధంగా ఉపయోగించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలైలో కీలకమైన ఖనిజాలను ఆయుధీకరించకూడదని.. స్థిరమైన, వైవిధ్యభరితమైన సరఫరా గొలుసులను నిర్ధారించాలని హెచ్చరించారు. భారత్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2,270 టన్నుల అరుదైన భూమి లోహాలు, సమ్మేళనాలను దిగుమతి చేసుకుంది. ఇది మునుపటి సంవత్సరం కంటే దాదాపు 17శాతం ఎక్కువ. ఈ సరఫరాలలో 65 శాతం కంటే ఎక్కువ చైనా నుంచి దిగుమతి అయ్యాయి.

## 41 మంది నక్సల్స్ లొంగుబాటు.

**రెండు రోజుల క్రితం ఆయుధ విరమణపై మావోయిస్టులు సంచలన ప్రకటన**



మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన 41 మంది నక్సల్స్ బీజాపూర్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 12 మంది మహిళలు కూడా ఉన్నారు. కాగా ఇదివరకే మావోయిస్టులు పార్టీకి చెందిన కొంతమంది అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌లో చనిపోవడంతో పాటు పలువురు అగ్రనేతలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. దీంతో మావోయిస్టు పార్టీ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. రెండు రోజుల క్రితం ఆయుధ విరమణపై మావోయిస్టులు సంచలన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే.తాము ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. ఈ మేరకు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. ఆపరేషన్ కగార్‌లో భాగంగా మూడు రాష్ట్రాల్లో కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధ విరమణ తేదీని ప్రకటిస్తామని లేఖలో పేర్కొన్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలను పంపించారు. మావోయిస్టు ప్రతినిధి పేరుతో సీఎంలకు లేఖ అందింది. ఈ లేఖలో మావోయిస్టులు తాము ఆయుధాలు వీడి, సాధారణ జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ముఖ్యంగా, కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ సోను దాదా తీసుకున్న 'పోరాటం నిలిపివేయాలన్న' నిర్ణయానికి తాము పూర్తి మద్దతు ఇస్తున్నామని ఈ లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ మావోయిస్టు ప్రతినిధులు ఆయుధాలు విడిచిపెట్టి, ప్రభుత్వ పునరావాస పథకాలను పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే ఇవాళ 41 మంది మావోయిస్టులు లొంగిపోయారు.

## బైక్‌ను ఢీకొట్టిన కారు.. దాని టాప్‌పై పడిన బాలుడు, అలాగే నడిపిన డ్రైవర్



**భోపాల్:** వేగంగా దూసుకొచ్చిన కారు ఒక బైక్‌ను ఢీకొట్టింది. దానిపై ప్రయాణించిన ఇద్దరు వ్యక్తులు రోడ్డుపై పడ్డారు. మహిళ చేతిలో ఉన్న పసి బాలుడు గాల్లో ఎగిరి కారు టాప్‌పై పడ్డాడు. డ్రైవర్ ఆపకపోవడంతో పది కిలోమీటర్ల వరకు ప్రమాదకరంగా కారు టాప్‌పైనే ఉన్నాడు. గాయపడిన ఆ చిన్నారిని హాస్పిటల్‌లో అడ్మిట్ చేసిన తర్వాత కారులోని వారు పారిపోయారు. మధ్యప్రదేశ్‌లోని రేవా జిల్లా ఈ సంఘటన జరిగింది. నవంబర్ 24న సాయంత్రం 7 గంటల సమయంలో వదిన మున్నీ సాకేత్, ఆమె పసిబిడ్డ సూరజ్‌తో కలిసి ఉమేష్ బైక్‌పై వెళు తున్నాడు. బహెరా దాబర్ గ్రామం సమీపంలో వేగంగా దూసుకొచ్చిన స్కార్పియో వారి బైక్‌ను ఢీకొట్టింది. ఉమేష్, మున్నీ రోడ్డుపై పడిపోయారు. కాగా, ప్రమాదం ధాటికి ఏడాదిన్నర వయస్సున్న సూరజ్ గాల్లోకి ఎగిరి స్కార్పియో టాప్‌పై పడ్డాడు. అయినప్పటికీ డ్రైవర్ ఆ వాహనాన్ని ఆపలేదు. సుమారు పది కిలోమీటర్లు అలాగే నడిపాడు. గమనించిన పలువురు ఆ కారును వెంబడించారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. మరోవైపు కారు టాప్‌పై ఉన్న చిన్నారిని అందులో ఉన్న వారు లోపలకు లాగారు. తల, శరీరానికి గాయాలైన పసి బాలుడ్ని ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్చి పారిపోయారు. ఆసుపత్రి సిబ్బంది సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. కాగా, చిన్నారి తల్లి, బంధువైన వ్యక్తి సిధిలోని జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బైక్ ప్రమాదంలో గాయపడిన ఆ ముగ్గురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నదని పోలీస్ అధికారి తెలిపారు. బైక్‌ను ఢీకొట్టిన ఉత్తరప్రదేశ్ రిజిస్టర్ నంబర్ కారు, నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్రైవర్ కోసం వెతుకుతున్నట్లు వివరించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉద్యోగులపై కక్ష సాధింపు

**అక్రమ బదిలీలను వెంటనే ఆపకుంటే..యూనివర్సిటీలో వ్యతిరేకంగా ఉద్యమం ఉద్ధృతం చేస్తాం..**

**టాసా ప్రతినిధులను బదిలీ చేయవద్దు..**





**రాజేంద్రనగర్,నవంబర్26(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ ఛాంబర్ లో టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు,నాన్ టీచింగ్ ఉద్యోగులు బుధవారం ధర్నాకు దిగారు.వ్యవసాయ విశ్వవిద్యాలయంలో టీచింగ్,నాన్ టీచింగ్ ఉద్యోగుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని రిజిస్ట్రార్ డాక్టర్ జీఈ సీహెచ్ విద్యాసాగర్ దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్(టాసా) అధ్యక్షులుగా ఉన్న డాక్టర్ కె.పవన్ చంద్రారెడ్డిని నిబంధనలకు విరుద్ధంగా మూడు నెలల క్రితం రుద్రూరుకు బదిలీ చేసినట్లు తెలిపారు.టాసా అధ్యక్షుడుగా కొనసాగుతున్న రాజేంద్రనగర్ ప్రదాన కార్యాలయంలోనే ఉండాల్సి ఉంటుంది. అధ్యాపకులు,శాస్త్రవేత్తల సమస్యలపై ఆయన వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్,ల దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుంది.ఇప్పటి వరకు టాసా అధ్యక్షులుగా ఉన్న వారు హెడ్ క్వార్టర్స్ లోనే విధులు నిర్వహిస్తున్నారు.అతను పదవి బాధ్యతలు చేపట్టిన నుంచి కావాలనే వైస్ చాన్సలర్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.టాసాలో ఉన్న మరో ఇద్దరిని కూడా వారు పనిచేస్తున్న చోటనే ఇతర విభాగాలకు బదిలీ చేశారు.మేము టాసా ప్రతినిధులను కూడా వదలమని సంకేతాలు ఇవ్వడానికే ఇలా చేశారని యూనివర్సిటీ అధికారులు చర్చించుకుంటున్నారు.గతంలో టాసాలో ఉద్యోగాలు భర్తీ చేసిన దాఖలాలు లేవని గుర్తు చేశారు.వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య టాసా ఉద్యోగులను బెదిరించడం మంచి పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ బదిలీలను వెంటనే ఆపకుంటే..యూనివర్సిటీలో వ్యతిరేకంగా ఉద్యమం ఉద్ధృతం చేస్తామని..టాసా ఉద్యోగస్తులు హెచ్చరించారు.టాసా ప్రతినిధులను బదిలీ చేయవద్దని,చేసిన వారిని వెనుకలకు రప్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

**-టాస ప్రతినిధులను బదిలీ చేయవద్దనే నిబంధన ఏమి లేదు..**

**వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

టాసా ప్రతినిధులను బదిలీ చేయవద్దని నిబంధనలు ఏమీ లేవు..ఈ ఏడాది విశ్వవిద్యాలయంలో కళాశాలలో సీట్లు పెంచినందున ఉద్యోగులను బదిలీలు చేయడం జరుగుతుంది.టాసా అధ్యక్షులుగా ఉన్న డాక్టర్ కె.పవన్ చంద్రారెడ్డిని ఆయన అడిగినందుకే బదిలీ చేయడం జరిగింది. శిక్షణ,పరిశోధనలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం.

# ముందుకు పడని ఫ్యూచర్ సిటీ అడుగులు



**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణను ఫ్యూచర్ స్టేట్ అని ప్రకటించారు. తర్వాతా ఫ్యూచర్ సిటీని ప్రకటించారు. 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన భారీ ప్రణాళికలు ప్రకటించారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఫ్యూచ్ సిటీ ఇందులో ముఖ్యమైనవి. కానీ ఈ ప్రాజెక్టులు దేంట్లోనూ అడుగు ముందుకు పడలేదు. ముచ్చెర్ల పల్లి ప్రాంతంలో 30,000 ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని విదేశీ పర్యటనల్లో ప్రచారం చేశారు. పెద్ద ఎత్తున పెట్టుబడులతో రావాలని కోరారు. కానీ ఇప్పటికీ అక్కడ పెద్దగా పురోగతి కనిపించడం లేదు. ఫ్యూచర్ సిటీని 30వేల ఎకరాల్లో రేవంత్ ప్రకటించారు కానీ ఇప్పటి వరకూ మాస్టర్ ప్లాన్ లేదు. దీనికి కారణం పూర్తి స్థాయిలో భూసేకరణ జరగకపోవడమే. గత ప్రభుత్వం ఫార్మా సిటీ కోసం సేకరించిన భూములతో ప్రస్తుతానికి కొన్ని కేటాయింపులు చేశారు. కానీ రేవంత్ భారీ ప్రణాళిక ప్రకారం ఇంకా భారీగా భూములు సేకరించాల్సి ఉంది. అలా సేకరించాలంటే రైతులకు అక్కడ పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయని చూపించాలని అనుకుంటున్నారు. అందుకే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ముగింపులో భాగంగా ఇన్వెస్టర్ల సమ్మిట్ నిర్వహిస్తున్నారు. ఇందుకోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఎలాంటి ప్రతిష్టాత్మకమైన సమావేశం అయినా హైటెక్స్ లేకపోతే మరో అదే స్థాయి కన్వెన్షన్‌లోనో నిర్వహిస్తారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఇంకా నిర్మాణం ప్రారంభం కాని ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ఉన్నాయి..అందుకే నాలుగో సిటీగా.. ఫ్యూచర్ సిటీని ప్లాన్ చేస్తున్నానని.. తరచుగా చెప్పేవారు. తెలంగాణలో పెట్టుబడులకు ప్రముఖ సంస్థలు వస్తే.. ముందుగా ఫ్యూచర్ సిటీనే ఆప్షన్ గా చెప్పేవారు. ఇప్పుడు అక్కడ కొన్ని సంస్థలకు భూముల కేటాయింపులు అయ్యాయి. ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారాటీ కార్యాలయాన్ని నిర్మిస్తున్నారు. స్కిల్ యూనివర్శిటీని నిర్మిస్తున్నారు. ఇప్పుడు ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ మరో వైపు విస్తరించాలని రేవంత్ పట్టుదలగా ఉన్నారు. 10 సంవత్సరాల్లో 'న్యూయార్క్'లా మారేలా చేస్తామని చెబుతున్నారు. ఫార్చ్యూన్ 500 కంపెనీలను ఆకర్షించడం, నెట్-జీరో స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకూ భారీ సంస్థల పెట్టుబడుల ప్రకటన రాలేదు. సీఎం సింగరేణి కాలరీస్ ను 10 ఎకరాల్లో కార్పొరేట్ గ్లోబల్ ఆఫీస్ నిర్మించాలని ఆదేశించారు . వాటితో పాటు మరికొన్ని ప్రభుత్వ సంస్థలే కార్యాలయాలు నిర్మించనున్నాయి. కానీ ఇప్పటి వరకూ అక్కడ ప్రైవేటు సంస్థల పెట్టుబడుల గురించి పెద్దగా ప్రకటనలు రాలేదు.అమరావతితో పాటు గుజరాత్, కర్ణాటకల్లో కూడా ఇలా ప్రత్యేక సిటీలు కట్టే ప్రణాళికలను అక్కడి ప్రభుత్వాలు అమలు చేసుతన్నాయి. రేవంత్ కూడా అలా ఓ సిటీని నిర్మించాలని అనుకుంటన్నారు. అక్కడ ఇంకా ఏమీ లేకపోయినా ఇన్వెస్టర్ల ఘనంగా సదస్సు నిర్వహించి భవిష్యత్ లో అక్కడే ఓ గొప్ప నగరం ఉండబోతోందని ఆయన పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించేందుకు గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. ఆయన ఫలితాలు విజయవంతం అవ్వాలంటే ముందుకు ఫ్యూచర్ సిటీకి అవసరమైన భూములు సేకరించాలి. మాస్టర్ ప్లాన్ రెడీ చేయాలి. కానీ ముందుగానే రేవంత్ ఫ్యూచర్ సిటీని ట్రాక్ ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు. ఎంత సక్సెస్‌అవుతుందో మాత్రం అంచనా వేయడం కష్టంగా మారుతోందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# ఆ జిల్లాలోని గ్రామాలకు మహర్దశ..



**వరంగల్ :** వరంగల్ జిల్లాలోని నెక్కొండ మేజర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా మార్చాలని తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. నెక్కొండతో పాటు మరో ఐదు గ్రామ పంచాయితీలను (అమీన్‌పేట, గుండ్రపల్లి, పత్తిపాక, నెక్కొండ తండా, టీకే తండా) కలిపి కొత్త మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని కోరుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఆదేశాలతో నెక్కొండ ప్రజల అభివృద్ధి ఆకాంక్ష నెరవేరనుంది.రాష్ట్రంలో మరొక కొత్త మున్సిపాలిటీ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. వరంగల్ జిల్లాలోని కీలకమైన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా మార్చాలని తెలంగాణ హైకోర్టు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలతో నెక్కొండ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా ముందడుగు పడింది. నెక్కొండ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా గుర్తించాలని కోరుతూ మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. నెక్కొండ విస్తీర్ణం, జనాభా దృష్ట్యా దీనిని మున్సిపాలిటీగా మార్చాల్సిన అవసరం ఉందని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం.. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి రానున్న నేపథ్యంలో కీలక ఆదేశాలు ఇచ్చింది.మున్సిపాలిటీ ఏర్పాటుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే వెంటనే జారీ చేయాలని హైకోర్టు.. ప్రభుత్వాన్ని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖను స్పష్టం చేసింది. ఈ తాజా ఆదేశాలు నెక్కొండ ప్రాంతంలో పరిపాలనా సంస్కరణలకు, అభివృద్ధికి త్వరలోనే బాటలు వేసే అవకాశం ఉంది.నెక్కొండను మున్సిపాలిటీగా మార్చే ప్రక్రియలో ఆరు గ్రామ పంచాయితీలను కలపాలని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. నెక్కొండతో పాటు అమీన్‌పేట, గుండ్రపల్లి, పత్తిపాక, నెక్కొండ తండా, టీకే తండా గ్రామ పంచాయితీలను కలిపి కొత్త మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని కోరారు. పిటిషనర్ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం.. ఈ ప్రాంతాన్ని మున్సిపాలిటీగా గుర్తించడానికి సానుకూలత వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని ఆదేశించింది.సాధారణంగా ఒక ప్రాంతం మున్సిపాలిటీగా మారాలంటే.. దానికి తగినంత జనాభా, ఆదాయ వనరులు, చుట్టుపక్కల ప్రాంతాలతో అనుసంధానం ఉండాలి. నెక్కొండ ఈ అర్హతలను కలిగి ఉండటంతోనే హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీగా మారడం వలన ఈ ప్రాంతాలకు పట్టణ స్థాయి మౌలిక వసతులు, అదనపు నిధులు, మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందుబాటులోకి వస్తాయి.హైకోర్టు ఆదేశాలతో నెక్కొండ ప్రజల ఆకాంక్షలు నెరవేరడం స్థానికంగా రాజకీయంగా ఒక విజయం. అయితే.. రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే ఈ ప్రక్రియను ఎంత వేగంగా పూర్తి చేస్తాయనేది ప్రస్తుతం కీలకంగా మారింది. ఈ చర్య, రాబోయే స్థానిక రాజకీయాలలో ఒక కీలక పరిణామంగా మారనుంది. మున్సిపాలిటీగా మారాక ఈ ప్రాంతం ముఖచిత్రం పూర్తిగా మారే అవకాశం ఉంది.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

డిసెంబర్ 17న మూడవ విడత పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, పోలింగ్దశ, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు టి-పోల్ వెబ్ సైట్ లో నవీకరించాలని తెలిపారు. టి-పోల్ వెబ్ సైట్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు.పొలింగ్ క్రేంద్రాల జాబితా, డిజిటల్ వివరాలను టి పోల్ లో నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో లైట్, పవర్, ర్యాంప్, ఫర్నిచర్, భద్రతను చూసుకోవాలని,2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, డిస్ట్రిబ్యుషన్ కేంద్రాలు మండల కేంద్రాలో ఉండాలని, ఒట్ల లెక్కంపు కొరకు స్ట్రాంగ్ రూంలను 3 రోజుల ముందుగా సిద్దం చేసుకోని ఏర్పాట్లను పర్యవేక్షించుకోవాలని సూచించారు. నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పిళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్ధుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయకుండా సెక్షన్ 216 టిపిఆర్ చట్టం కఠినంగా ఆమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి, ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు.

## హైదరాబాద్‌లో సఫ్రాన్ కొత్త సెంటర్

-మొదటిపేజీ తరువాయి

విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో సఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా కొత్త సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణపై పూర్తి నమ్మకంతో హైదరాబాద్‌ను తమ కార్యకలాపాలకు ఎంచుకున్న సఫ్రాన్ సంస్థకు అభినందనలు తెలిపారు. ఈ కొత్త సదుపాయం తెలంగాణ ఏరోస్పేస్, రక్షణ రంగాల వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇది భారతదేశం లోనే ఇంజిన్ల కోసం ఏర్పాటు చేసిన మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ ( సెంటర్ కావడం విశేషం. రూ.1,300 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ సదుపాయం ద్వారా 1,000 మందికి పైగా నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లకు ఉపాధి లభించడంతో పాటు, మన స్థానిక ఎంఎస్ఎంఈలు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కూడా కల్పిస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు.సఫ్రాన్‌కు చెందిన ఓ88 మిలిటరీ ఇంజిన్ ఓఖీూ కి కూడా శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ మిలిటరీ ఓఖీూ భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఉపయోగపడుతుం దని తెలిపారు. హైదరాబాద్ భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌లలో ఒకటిగా నిలవనుంది. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కంటే ఎక్కువ ఎంఎస్ఎంఈలు చురుగ్గా పనిచేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎం.ఎస్.ఎమ్.ఈ. విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచింది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, ౹ాఇజిల కారణంగా సఫ్రాన్, బోయింగ్, ఎయిర్‌బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి ప్రముఖ ప్రపంచ కంపెనీలు తయారీ, పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలకు హైదరాబాద్‌ను ఎంచుకున్నాయి. ఈ కారణంగానే హైదరాబాద్ భారతదేశం లోని ప్రముఖ, ఏరో ఇంజిన్ హబ్‌లలో ఒకటిగా రూపుదిద్దుకుందన్నారు.రక్షణ రంగంలో తెలంగాణ సాధించిన వృద్ధిని వివరిస్తూ, గత ఏడాది మన ఎగుమతులు రెట్టింపు అయ్యాయి. కేవలం 9 నెలల్లోనే రూ.30,742 కోట్లకు చేరుకున్నాయి. మొదటిసారిగా మన ఫార్మా ఎగుమతులను అధిగమించడం విశేషం. తెలంగాణ ఇప్పటికే పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుండి ఏరోస్పేస్ అవార్డును అందుకుంది. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం (స్కిల్లింగ్) చాలా ముఖ్యమైన ప్రమాణమని గుర్తించిన ప్రభుత్వం టాటా టెక్నాలజీస్‌తో భాగస్వామ్యం చేసుకుంది. రాష్ట్రంలోని 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతుందని' రేవంత్ రెడ్డి తెలిపారు.30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి భవిష్యత్తు ప్రణాళికలను వివరిస్తూ, 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రం ఈ విజన్‌ను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే 'తెలంగాణ రైజింగ్ 2047 ? గ్లోబల్ సమ్మిట్' కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరినీ ఆహ్వానించారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

## కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. రైతు వేదికలు, హరితహారం, శ్మశానవాటికలు ఏవి కట్టినా అవన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులేనన్నారు. ఏ పని కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా కేటాయించలేదన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు కూడా డైవర్ట్ చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ దేనన్నారు. గ్రామీణ పేదలను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నాయని ధ్వజమెత్తారు.కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని తేలిపోయింది:కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని తేలిపోయిందని బీసీలను ఏ రకంగా మోసం చేయాలని నూటికి నూరు శాతం కాంగ్రెస్ మోసం చేసిందని కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. మహిళలకు పండగలకు చీరలను పెడతారు. కానీ ఇవాళ రాష్ట్రంలో తద్దినాలకు చీరలను పంచిపెడుతున్న పరిస్థితి కనిపిస్తోందని విమర్శించారు. రెండు బతుకమ్మ పండగలు పోయినా ఇవ్వని చీరలు గ్రామపంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందనగా హడావుడిగా పంపిణీ ప్రారంభించారని ఆరోపించారు. ఎలక్షన్స్ ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో వెంటనే చీరలు పంచుతూ మున్సిపాలిటిల్లో మాత్రం పంచడం లేదని ఇదంతా ఎన్నికల కోసమే చేస్తున్నారని అర్థం అవుతోందన్నారు. చీరలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పంపిణీ చేస్తున్నారని ఈ చీరలకు నిధులు ప్రభుత్వం నుంచి కేటాయించారా లేక గాంధీ భవన్ నుంచి కేటాయించారా అని నిలదీశారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏం చేసినా ఒక మిషన్ ఉంటుంది.. అదే 'కమీషన్':

-మొదటిపేజీ తరువాయి

యత్నిస్తున్నారని విమర్శించారు. కమీషన్లు ఎలా కొల్లగొట్టాలని మాత్రమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచన చేస్తోందని విమర్శించారు. వాటాల పంపిణీ విషయంలో మంత్రులు ఘర్షణ పడుతున్నారని వ్యాఖ్యానించారు. మంత్రుల కుటుంబ సభ్యులే బయటకు వచ్చి వాటాల అంశంపై మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అరాచకాలకు కేంద్రంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారుస్తోందని అన్నారు.

# ఆర్ఎంపీలకు వచ్చీరాని వైద్యం.. ప్రజల ప్రాణాలతో చెలగాటం


ఆర్ఎంపీలకు కాసుల వర్షం..!

మేడ్చల్ మండలంలో యథేచ్ఛగా ఆర్ఎంపీల దందా..

వైద్యశాఖ అధికారుల తనిఖీలు కొరవడటంతో ఇష్టారాజ్యం..

కిష్టాపూర్ ఆర్ఎంపీ డాక్టర్ రాజు ఇచ్చిన వైద్యం వికటించి కార్మికుడు మృతి..

ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు..




పల్లె ప్రజల గుడ్డి నమ్మకాన్ని కొందరు ఆర్ఎంపీ



(రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్) డాక్టర్లు కాసుల పంటగా మార్చుకుంటున్నారు.ప్రథమ చికిత్స పేరుతో తమ పరిధిని దాటి వైద్యం చేస్తూ యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ వంటి శక్తివంతమైన మందులను విచ్చలవిడిగా ప్రజలపై వాడుతున్నారు.మేడ్చల్ మండలంలో ఈ దందా మరింత ఎక్కువైంది.ప్రైవేట్ ఆసుపత్రులు,ల్యాబ్ లతో కమిషన్ దందాలు నడుపుతూ,చిన్నపాటి రోగాలను కూడా పెద్దవిగా చూపించి,రోగుల జేబులు గుల్ల చేస్తున్నారు.అర్హత లేని వీరి వైద్యం కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెస్తున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

**సూర్యరేఖ ప్రత్యేక ప్రతినిధి..**మేడ్చల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రస్తుతం ఇదే పరిస్థితి నెలకొంది.మండలంలోని గ్రామాల ప్రజలు దేవుడిని నమ్మినంతగా ఆర్ఎంపీ (రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్)డాక్టర్లను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికి ఏచిన్న అనారోగ్య సమస్య వచ్చినా,మొదటగా గుర్తొచ్చేది,పరుగెత్తుకుని వెళ్లేది ఆర్ఎంపీ డాక్టర్ల దగ్గరకే.అయితే,ఆగుడ్డి నమ్మకమే కొందరు ఆర్ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా,మరికొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాల మీదకు తెస్తోంది.పల్లెల్లో ఆర్ఎంపీల క్లినిక్ లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.అర్హత లేని ఈ 'శంకర్ దాదా ఎంబీబీఎస్' డాక్టర్లు ఇంజక్షన్లు ఇవ్వడం దగ్గర నుంచి చిన్నపాటి ఆపరేషన్లు వరకు ఎంచక్కా చేసేస్తున్నారు.అంతేకాకుండా,కొందరు తమ క్లినిక్ కు అనుబంధంగా మెడికల్ షాప్స్, పాథాలజీ ల్యాబ్స్ కూడా నిర్వహిస్తూ రోగ నిర్ధారణ పరీక్షలు సైతం నిర్వహిస్తున్నారు.

**-విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ వినియోగం..**

కొందరు ఆర్ఎంపీ డాక్టర్లు రోగులకు విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ పాటు స్టెరాయిడ్స్ వంటి వాటిని ఇస్తున్నారు అనేది బహిరంగ రహస్యం.స్పెషలైజేషన్ చేసి,అన్ని అర్హతలు ఉన్న డాక్టర్లు మాత్రమే రాయాల్సిన



శక్తివంతమైన మందులను గ్రామాల్లోని ఆర్ఎంపీలు సిఫార్సు చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.అంతేకాదు,అర్హత లేకున్నా ప్రిస్క్రిప్షన్లు రాయడం,ప్రథమ చికిత్సకు వచ్చే రోగులకు అవగాహన లేకుండా నేరుగా ఇంజక్షన్లను ఇవ్వడం వంటివి చేస్తున్నారు.

**-రోగుల ఆరోగ్య స్థితిపై పూర్తి అవగాహన లేని ఆర్ఎంపీలు..**

ఆర్ఎంపీల దగ్గరికి వచ్చే రోగుల ఆరోగ్య స్థితిపై పూర్తి అవగాహన లేకుండా ఇస్తున్న ఈ మందులు భవిష్యత్తులో అనేక దుష్పరిణామాలకు కారణం అవుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాల్సిన ఆర్ఎంపీలు తమ పరిధికి మించి వైద్యం చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**-ప్రైవేట్ ఆస్పత్రులతో కమిషన్ దందాలు..**

మండలంలోని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు, డయాగ్నొస్టిక్ సెంటర్స్,పాథాలజీ ల్యాబ్లతో కొందరు ఆర్ఎంపీలు కుమ్మక్కు అయ్యారు.వీరు కమిషన్ దందాలకు తెరలేపి,ప్రథమ చికిత్సకై వచ్చిన వారికి లేని రోగాలను అంటగట్టి,ఆ ప్రైవేట్ ఆస్పత్రులకు పంపుతున్నారు.రోగం చిన్నదే అయినప్పటికీ,ఆ భయాన్ని పెద్దగా చూపించి వందల నుంచి వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు.ఒక్కో పేషెంట్ను రెఫర్ చేస్తే,రోగాన్ని బట్టి 40 శాతం నుండి 60 శాతం వరకు కమిషన్ ఆర్ఎంపీలకు ఇస్తూ, మరికొందరు పేషెంట్లను తీసుకువచ్చే విధంగా ఆసుపత్రి యాజమాన్యాలు ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం. ఈ విధంగా అమాయక ప్రజల



ఆరోగ్యాన్ని,ఆర్థిక పరిస్థితిని ఆర్ఎంపీలు దెబ్బతీస్తున్నారు.

**-కఠిన చర్యలు అవసరం..**

ప్రథమ చికిత్స ముసుగులో అర్హతకు మించిన వైద్యం చేస్తూ,అనవసరమైన యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్ వంటి వాటిని వాడుతున్న ఆర్ఎంపీల పట్ల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఏదైనా అనర్థం జరిగి,సమస్య పెద్దదైనప్పుడు మాత్రమే మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు తనిఖీలు (రైడ్స్) చేస్తున్నారని,మిగిలిన సందర్భాలలో కనీసం పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తక్షణమే స్పందించి,ఇలాంటి "శంకర్ దాదా ఎంబీబీఎస్"పై ఉక్కుపాదం మోపాలని పల్లె ప్రజలు,సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీల దందాకు అడ్డుకట్టవేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**కిష్టాపూర్ ఆర్ఎంపీ డాక్టర్ రాజు ఇచ్చిన వైద్యం వికటించి కార్మికుడు మృతి..**

ఒడిశా రాష్ట్రానికి చెందిన రాజు ఛత్రియా (23) బతుకుదెరువు కోసం మేడ్చల్ కు వలస వచ్చి గోసాయిగూడలో నివాసముంటూ కార్మికుడిగా పని చేస్తూ గత ఏడాది నవంబరు 24న జ్వరం రావడంతో చికిత్స కోసం మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని కిష్టాపూర్ లో గల ప్రథమ చికిత్స కేంద్రం నిర్వహిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ నేరెళ్ల రాజుగౌడ్(40) వద్దకు వచ్చాడు.అతడిని పరీక్షించిన రాజుగౌడ్ సైనకోబాలమిన్ 500ఎంజీ ఇంజక్షన్ అధిక మోతాదులో ఇచ్చి అర్థగంట పాటు కేంద్రంలోనే కూర్చోమని చెప్పాడు. కొద్దిసేపు తర్వాత రాజు ఛత్రియాకు వాంతులు కాగా మెరుగైన చికిత్స కోసం ఆర్ఎంపీ డాక్టర్ రాజుగౌడ్ వెంటనే మెడిసిటీ వెళ్లాలని రెఫర్ చేశారు.అక్కడికి వెళ్లేలోపే రాజు ఛత్రియా మృతి చెందాడు.ఆర్ఎంపీ డాక్టర్ చేసిన వైద్యం నిర్వాకం వల్ల అతడు మృతి చెందాడని మృతుడి సంబంధీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు తమ విచారణలో రాజు ఛత్రియా మృతికి ఆర్ఎంపీ డాక్టర్ రాజుగౌడ్ అధిక మోతాదులో ఇచ్చిన ఇంజక్షన్ కారణమని గుర్తించాడు.ఈ మేరకు కోర్టు అనుమతితో అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో మరింత సమర్థవంతమైన సేవలు అందిద్దాం

**జగిత్యాల :** రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలు అందిద్దామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.భారత రాజ్యాంగం ఆమోదించి 76 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలాధారం అని న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మౌలిక సూత్రాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు



లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ,శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యానీగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బంది చే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు,సైదులు ఆర్ఎస్ఐ లు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం

## సేవానిరతికి ప్రతిరూపం

భారతదేశ చరిత్రలో మహిళా నేతలు పోషించిన పాత్ర విశిష్టమైనది. సంఘ సేవ చేసేవారు ఎంతో మంది ఉండవచ్చు. కాని సంఘ సేవే పరమావధి గా తమ జీవితాలను అంకితం చేసే వారు బహు అరుదుగా ఉంటారు. అలాంటి త్యాగ మూర్తులలో అగ్ర భాగాన నిలుస్తారు కంచర్ల సుగుణమణి. ఆమె ప్రముఖ సంఘ సేవకురాలు. దుర్గాబాయి దేశ్ముఖ్ కు అసలు సిసలైన అనుచరురాలిగా ఆమె సుప్రసిద్ధు రాలు. ఆమె 1919, నవంబర్ 27వ తేదీన కాకినాడలో గురుజు వెంకటస్వామి, సూర్యనారా యణమ్మ దంపతులకు జన్మించారు. ఆ రోజులలోనే ఈమె మగపిల్లలతో సమానంగా మహా రాజా కాలేజీలో డిగ్రీ చదివారు. చిన్నప్పటినుండి మంచి వాతా వరణంలో పెరగడంవల్ల ఆమెకు సేవాభావం అలవడింది. ఆమె వివాహం గాంధేయవాది కంచర్ల భూషణంతో జరిగింది. ఆ రోజుల్లోనే కట్నకానుకలు వద్దని, చదువు, సంస్కారం వున్న అమ్మాయి కావాలని కంచర్ల భూషణం ఆమెను వివాహం చేసుకున్నారు. ఆమె చదువుకునే రోజులలోనే భూకంపాలు, వరదలు, ఉప్పెనలు వచ్చినప్పుడు, ఇంటింటికీ వెళ్ళి విరాళాలు సేకరించి కాలేజీ యాజమాన్యానికి అప్పగించారు. తనలోని తపనను అక్షరాలతో పొదిగి గృహలక్ష్మి, భారతి వంటి పత్రికలకు వ్యాసాలు వ్రాసింది. స్త్రీ జనోద్ధరణ కోసం 1937లో లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే సంస్థ ప్రారంభించారు. భర్త ఉద్యోగరీత్యా ఈమె ఢిల్లీ వెళ్ళారు. ఆకాశవాణిలో ఆమె తొలి తెలుగు ప్రసంగం ఢిల్లీ నుండి ప్రసారమయింది. 1944 సంవత్సరంలో భర్తకు బదిలీ కావడంతో మద్రాసుకు మకాం మార్చారు. భర్త ప్రోత్సాహంతో, ఆమె దుర్గాబాయమ్మను సందర్శించి ఆమెతో పాటుగా సేవ చెయ్యాలనే ఆకాంక్షను వెలి బుచ్చారు. దుర్గాబాయమ్మ దానికంగీకరించి ఆమెకు "ఆంధ్రమహిళ" పత్రిక పూర్తి బాధ్యతను అప్పగించింది. మద్రాసులో ఆమెకు బులుసు సాంబమూర్తి, భోగరాజు పట్టాభి సీతారామయ్య, టంగుటూరి ప్రకాశం పంతులు మొదలైన ప్రముఖుల సాంగత్యంతో ఆమె ఎన్నో విషయాలు తెలుసు కోగలిగారు. దుర్గాబాయమ్మ గారితో కలిసి "కస్తూరిబా నిధి"కి విరాళాలు ఒక సంవత్సరంలో 6 లక్షలు ప్రోగు చేశారు. ఆ రోజుల్లో 6 లక్షలంటే సామాన్యం కాదు. మహాత్మాగాంధీ ఆజ్ఞ ప్రకారం దుర్గాబాయమ్మతో కలసి ఆ నిధితో ఆమె రాష్ట్రమంతా పర్యటించి, "కస్తూరిబా సేవా సంఘాలు" స్థాపించి అనుభవజ్ఞులైన సేవికలను ఏర్పాటు చేశారు. ఈనాటికీ అవి నిర్వి రామంగా సేవలు చేస్తున్నాయంటే వాటి వెనుక ఆమె కృషి ఎంతో ఉంది.భర్త ఉద్యోగరీత్యా అరకు వెళ్ళినప్పుడు అక్కడి గిరిజనుల పూరిళ్ళు, ఆహారం, భాష, కట్టుబాట్లు విచిత్రంగా వుండటం ఆమె గమనించారు. అక్కడి అనారోగ్యాలూ, విష జ్వరాలూ, కొండదేవతల కిచ్చే నరబలులు, జంతు బలులూ చూసి చలించి పోయి, మద్రాసులోని స్త్రీ శిశు సంక్షేమ అధికారి పారిజాతం నాయుడికి లేఖ రాశారు. ఆమె సహకారంతో ఒక సంక్షేమ కేంద్రాన్ని స్థాపించి, తమ కాలనీలోని స్త్రీల సహకారంతో పిల్లలకు చదువు, ఆటపాటలు, కుట్లు, పారిశుధ్యం నేర్పుతూ సుగుణమణి ఐదు సంవత్సరాలు వారికి సేవ చేశారు. ఇప్పటికీ అక్కడ ఆ కేంద్రంలో స్త్రీలకు, పిల్లలకు చదువు, వృత్తి విద్యలు, ఆరోగ్య సూత్రాలు నేర్పుతున్నారు. 1944 నుంచీ ఆలిండియా రేడియో లోనూ, టి.వి. వచ్చిన తరువాత అన్ని ఛానల్స్లోను ఎన్నో స్త్రీల సమస్యల గురించి తన నిశ్చితాభి ప్రాయాలను వెలిబుచ్చుతూనే ఉండేవారు. శిశువుల నుంచీ వృద్ధుల దాకా స్త్రీలను ఆదు కోవాలనే ఆశయంతో సుందర్ నగర్లో వృద్ధాశ్రమం ఏర్పాటు చేశారు. ఆమె దుర్గాబాయమ్మ కోరిక మేరకు 1957 అక్టోబరులో హైదరాబాదు వచ్చి స్థిరనివాసం ఏర్పాటు చేసు కున్నారు. "ఆంధ్ర మహిళాసభ" హైదరాబాద్ శాఖను అప్పటి రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించారు. అప్పుడు విద్యానగర్లో ప్రారంభించిన "ఆంధ్ర మహిళాసభ" మెటర్నిటీ హాస్పిటల్, హేండీక్రాఫ్ట్స్ ఇన్స్టిట్యూట్, హైస్కూల్, హాస్టల్, అసెంబ్లీహాల్ లతో నిండిపోతే, ఉస్మానియా యూనివర్సిటీలో కూడా స్థలం తీసుకుని ఆర్ట్స్, సైన్స్, లా కాలేజీలు, కంప్యూటర్ కోర్స్, సంగీతం క్లాసులు, లిటరసీ భవన్, గాంధీభవన్, హాస్టల్, వికలాంగుల స్కూలు, ఫిజియోథెరపీ, నర్సింగు హాస్టల్ అలా ఎన్నో ఏర్పాటు చేశారు. 260 మంది పిల్లలు ఎన్నో వృత్తి విద్యలు నేర్చుకుంటున్నారు. "ఆంధ్ర మహిళాసభ" పెట్టిన కొత్తలో దుర్గాబాయమ్మతో కలిసి ఆమె ఇంటింటికీ తిరిగి బేడా, పావలా కూడా విరాళాలుగా సేకరించారు. అలా మొదలైన సేవ మరణించే వరకూ లక్షలలో విరాళాలు సేకరిస్తూ "ఆంధ్ర మహిళాసభ"ను శాఖోప శాఖలుగా విస్తరిస్తూ, కొన్ని శాఖలకు కార్యదర్శిగా, సలహా దారుగా సేవలు చేస్తూ, 6 ఏళ్ళు అధ్యక్షురాలిగా సమర్ధ వంతంగా ఆ పదవిని నిర్వహించారు. దుర్గాబాయమ్మ మరణించాక 'ఆంధ్ర మహిళాసభ' పూర్తి బాధ్యతలను చేపట్టారు. ట్రస్ట్ బోర్డ్కి మరణించే వరకు తన సహాయ సహకారాలను అందించారు. ఆమె ఆధ్వర్యంలో దుర్గాబాయమ్మ సెంటినరీ సెలబ్రేషన్స్ చాలా ఘనంగా జరిగింది. మద్రాసు, హైదరాబాద్ల లోనే కాకుండా, కర్నూలు, సంగా రెడ్డి, మహబూబ్ నగర్, ఇబ్రహీం పట్నం లలో కూడా ఆంధ్ర మహిళాసభ ఎంతో కృషి చేస్తున్నది. ఎడల్ట్ ఎడ్యుకేషన్ రూరల్ ఏరియాలలో లిటరసీ హౌస్ దక్షిణ భారతంలో "ఆంధ్ర మహిళాసభ"లో మాత్రమే వున్నది. వాలంటరీ సెక్టార్లో కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ ఇచ్చే మొదటి సంస్థ యిదే. ఇన్ని సంస్థలు దుర్గా బాయమ్మ తదనంతరం కూడా అంత ఘనంగానూ నడుస్తున్నా యంటే, అది ఆమె ఓర్పు, నేర్పు, సహనం, సమయపాలనల వల్లనే. "ఆంధ్ర మహిళ" పత్రిక పూర్తి బాధ్యత సుగుణమణి తీసుకున్నారు. అందులో కనుపర్తి వరలక్ష్మమ్మ, ఆచంట రుక్మిణమ్మ, కాంచనపల్లి కనకాంబ మొదలైన ఆనాటి ప్రముఖ రచయిత్రుల వ్యాసాలను ప్రచురించటమే కాదు, తనూ స్వయంగా వ్రాసి పత్రికను తీర్చిదిద్దారు. ప్రూఫులు దిద్దటం దగ్గరనుంచీ, స్టాంపులు అంటించి నడిచివెళ్ళి పోస్ట్ చెయ్యటం దాకా అన్ని బాధ్యతలూ ఈమే నిర్వర్తించే వారు. అటు 'ఆంధ్ర మహిళాసభ'లో స్త్రీ సంక్షేమంతో పాటుగా, యిటు 'బాలానంద సంఘం'లో శిశుబాలల సంక్షేమానికీ ఆమె అంకితమైనారు. 'బాలానంద సంఘం'లో మొదటి నుంచే ఉపాధ్యక్షురాలిగా ఆమె ఎంతో సేవ చేశారు. రేడియో అన్నయ్య న్యాయపతి రాఘవ రావు, అక్కయ్య న్యాయపతి కామేశ్వరి దంపతులకు ఆమె ఎంతో ఆత్మీయురాలు. న్యాయపతి రాఘవరావు చనిపోయి తరువాత 1984 నుండి ఆమె బాలానంద సంఘం అధ్యక్షురాలిగా పని చేశారు. ఆమె ఆధ్వర్యంలో "ఆంధ్ర బాలానంద సంఘం" 1990 సంవత్సరంలో స్వర్ణోత్సవాలను దిగ్విజయంగా జరుపుకున్నది. ప్రజా జీవితంలో ఎన్నో పదవులు ఆమెను వరించాయి. ఆంధ్ర మహిళా సభ కార్యదర్శి/సలహాదారు/అధ్యక్షురాలుగా, ఆంధ్ర బాలానంద సంఘం ఉపాధ్యక్షురాలు/అధ్యక్షురాలుగా, మద్రాస్ రాష్ట్ర సొసైటీ అడ్వయిజరీ బోర్డు సభ్యురాలుగా, వికలాంగుల సలహాబోర్డు సభ్యురాలుగా, కస్తూర్బా గాంధీ సేవాసంఘం ఉమెన్ కమిటీ కార్యదర్శిగా, శారదా సంఘం ఆంధ్రప్రదేశ్ ఛైర్పర్సన్గా, ఉమ్మడి ఏపీ కార్మిక సంక్షేమ సలహా కమిటీ సభ్యురాలుగా వివిధ పదవులు చేపట్టి సేవలు అందించారు. 1991లో ఛైల్డ్ వెల్ఫేర్కి గాను నేషనల్ అవార్డు అప్పటి ప్రెసిడెంట్ చేతుల మీదుగా, 1991లో శిరోమణి ఇన్స్టిట్యూట్, న్యూఢిల్లీ వారి చేత వికాసశ్రీ అవార్డు 1993 లో భరతముని కళా అవార్డు, 1994లో రాజీవ్రత్న నేషనల్ అవార్డు, 2000లో మిలీనియమ్ అవార్డు, 200లో రామకృష్ణ మఠ్ ద్వారా లైఫ్టైమ్ ఎచీవ్మెంట్ అవార్డు, 2001లో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా హైదరా బాద్ పెరల్ సిటీ జూనియర్ ఛాంబర్ వారిచె హైదరాబాద్ పెరల్ అవార్డు, 2002లో గాంధీగారి మనుమరాలు, తారాగాంధీ చటర్జీ ద్వారా సర్వోదయా సంస్థ అవార్డు, 2005లో రామినేని ఫౌండేషన్ విశేష పురస్కారం, కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తమ సంఘ సేవకురాలు పురస్కారం, దుర్గాబాయ్ దేశ్ముఖ్ అవార్డు, ఇందిరా ప్రియదర్శిని ప్రతిభా అవార్డు తదితర పురస్కారాలు, సన్మానాలు పొందారు. ఆమె తన 99వ యేట 2017, జూలై 5వ తేదీ బుధవారం హైదరాబాదులో మరణించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఉక్కుపాదం మోపుతా





**కల్లూరు ఎస్సైజి.హరిత**

**స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన సదస్సు కార్యక్రమంలో కల్లూరు ఎస్సై..**

**ఖమ్మం,నవంబర్26(సూర్యరేఖ)** కల్లూరు మండలంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా లింగాల, ఎర్రబోయినపల్లి గ్రామంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో 17వ తేదీ జరిగే పంచాయితీ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కల్లూరు ఎస్సై తెలిపారు. ముఖ్యంగా యువత అవాంఛనీయమైన గొడవలకు వివాదములకు దూరంగా ఉండాలి,లేకుంటే అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఎన్నికల సమయంలో ఎటువంటి గొడవలు తలదూర్చిన తన జీవితం నాశనం అవుతుందని తెలియజేశారు. ఈ గ్రామాలలో అవాంఛనీయ సంఘటనలు ఎన్నికల సమయంలో జరిగితే వారిపై రౌడీ షీటర్ నమోదు చేస్తామని పార్టీ నాయకులు సమక్షంలో హెచ్చరించారు. గ్రామాలలో అల్లర్లు గొడవలు చేసే వారు ఎవరు అయినా ఉంటే రహస్యంగా వారి పేర్లు తెలియజేయాలని,ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పోలీస్ అధికారి నియమించటం జరిగింది ఫ్రెండ్లీగా మీరు మాకు సహకరించండి మీకు మేము సహకరిస్తాం తెలియజేశారు.

## ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఫ్లెక్సీలు తొలగింపు..




**నిజాంపేట,నవంబర్26(సూర్యరేఖ)** స్థానిక సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో నిజాంపేటలో ఫ్లెక్సీలను తొలగించే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. గ్రామ కార్యదర్శి నర్సింలు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు ఈ ఫ్లెక్సీలను తొలగించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో గ్రామాల్లో ఎవరైనా పోస్టర్లు, ఫ్లెక్సీలు వేసినట్లయితే వాటిని తొలగించడంతో పాటు, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అలాగే గోడలపై ఉన్న టువంటి రాజకీయపరమైన బొమ్మలను రాతలను తొలగించామన్నారు.

## రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించిన నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,నవంబర్26(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ చౌరస్తాలోని విగ్రహాల గుట్టవద్ద జరుగుతున్న రిటైనింగ్ వాల్ పనులను గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ స్థానికులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. విగ్రహాల సముదాయం చుట్టూ నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పటిష్టవంతంగా ఉండాలనిపేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తే చాలా సంవత్సరాల పాటు మన్నికగా నిలవగలదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన బల్లికురవ విద్యుత్ భవనం




**బల్లికురవ,నవంబర్26(సూర్యరేఖ)** బల్లికురవ విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం రూములు శిథిలావస్థకు చేరడంతో గదుల పైభాగం పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. అలాగే రూముకు నేర్రలుభారీ ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ సమస్యలపై బల్లికురవ కార్యాలయం వద్దకు వెళ్ళినప్పుడు కనీసం కూర్చోవడానికి సదుపాయాలు కూడా లేవని,అలాగే అధికారులు కూర్చోవడానికి కూడా రూము లేక చెట్ల కింద ఏర్పాటు చేసిన దాతలు ఇచ్చిన టేబుల్ పై కూర్చోవాల్సినపరిస్థితి నెలకొంది. విద్యుత్ భవనం లోనికి పోయినప్పుడు పై భాగాన పెచ్చులు ఊడి కింద పడుతున్నాయని గోడలు పగుళ్ల ఏర్పడ్డాయని, విద్యుత్ పరికరాలు ఆరుబయటే ఉంచుతున్నారని వాపోయారు. ఇటీవల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో దొంగలు ఎక్కువగా విద్యుత్ సంబంధించిన పరికరాలను దొంగలిస్తున్నారని ఎంతో విలువైన పరికరాలను ఆరుబయట ఉండటం ప్రజలు ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ సమస్యలపై అధికారులను కలవడానికి లోనికి పోవాలంటే భయంతో వెళ్లలేక పోతున్నామని సంబంధించిన అధికారులు వెంటనే నూతన విద్యుత్ భవనం నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# సొసైటీలో రుణమాఫీ కాక రైతులకు ఇబ్బందులు

**ఇన్చార్జి డిసిఓశంకర్,కి వినతి పత్రాన్ని అందించిన రైతులు..**



**నిజాంపేట,నవంబర్26(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార పరిమితి సంఘంలో జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయడం లేదని సహకారశాఖ చట్టం ద్వారా చర్యలు తీసుకోవాలని నిజాంపేట సొసైటీ డైరెక్టర్లు మరియు రైతులు కలిసి ఇన్చార్జి డిసిఓ శంకర్,కు బుధవారం వినతిపత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత ఐదు సంవత్సరాల నుండి ఒక జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయకుండా కార్యవర్గం నిరంకుశంగా వ్యవహరిస్తుందని దీనివల్ల సొసైటీలో ఎంత లాభం ఎంత నష్టం ఉన్నది తెలియదు. వీరి చర్యల వల్ల ప్రస్తుతం సొసైటీ లావాదేవీలు దీర్ఘకాలిక మొండి బకాయిలుగా ఏర్పడంతో రైతుల తెలియకుండా వారి ఖాతాలలో ఎక్కువ లోన్ ఉన్నట్టుగా చూపించడంతో రైతులకు రుణమాఫీ కాకపోవడంతో రైతులు నష్టపోయారు. కావున తక్షణమే స్పందించి కార్యవర్గాన్ని రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ రైతులు రాజ్యం గాండ్లవిఠల్, బాగుల్ గౌడ్,గరుగుల సుధాకర్ శ్రీశైలం,శాండీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబులను కలిసి ధన్యవాదాలు తెలిపిన నూతన డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్

**ఉప్పల్,నవంబర్26(సూర్యరేఖ)**మేడ్చల్ జిల్లా నూతనంగా నియమితులైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ రాష్ట్రప్రభుత్వం ప్రధాన సలహాదారులు (సిఎం ప్రజవ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి,జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబులను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలపర్చేందుకు కృషి చేయాలని,ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతం కోసం కఠినంగా శ్రమించాలని సూచించారు. అదే విధంగా 202లో రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చూడాలంటే ప్రతీ కార్యకర్తను చైతన్యవంతం చేస్త,సమిష్టిగా కష్టపడి పనిచేయాలని వజ్రేష్ యాదవ్ ని కోరారు. జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త ఉత్సాహం,నూతన దిశ అందించాలని తన సంపూర్ణ సహకారం ఉంటుందని వేమ్ నరేందర్ రెడ్డి,శ్రీధర్ బాబులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి పాల్గొన్నారు



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం..




**నిజాంపేట,నవంబర్26(సూర్యరేఖ)** 76వ భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా నిజాంపేట మండలం కేంద్రంలో బుధవారం డిబిఎఫ్ దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాజ్యాంగం అందించిన హక్కులు స్వేచ్ఛ ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ప్రతి భారతీయుని బాధ్యత,సమాజం ప్రగతి పథంలో సాగాలంటే అంబేద్కర్ చూపించిన మార్గాన్ని అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు డిబిఎఫ్ సంజీవ్,సుధాకర్,టంకర్ లక్ష్మణ్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం...




**నిజాంపేట,నవంబర్26(సూర్యరేఖ)**మండల పరిధిలో నందిగామ గ్రామానికి చెందిన సంగు బాలరాజ్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టి మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగు స్వామి,మాజీ దేవాలయ కమిటీ డైరెక్టర్ బాజాతిర్మల్,గ్రామ అధ్యక్షుడు నాలం శ్రీనివాస్ గౌడ్,వడ్ల శ్రీనివాస్ ఆకుల రాములు,సంగు దుర్గయ్య,కొండల్ రెడ్డి,సంగు మల్లేశం సంగురవి సంగు లక్ష్మీనారాయణ,గొల్ల నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం..




**నిజాంపేట,నవంబర్26(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరశురాములు తెలిపారు. భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే గురు బాధ్యతను విద్యార్థులు తెలుసుకునే విధంగాఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో డీఈవోగా కె.సహర్షిని,ఎంఈఓగా బి.హర్తీక్,హెచ్ఎంగా సింధూర వ్యవహరించారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు గీత,సృజన తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యత కోసం భాగ్యలక్ష్మి అమ్మవారికి పూజలు




**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్26(సూర్యరేఖ)**హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మిఆలయంలో దేశ సమైక్యతను కాంక్షిస్తూ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శి ప్రభుపూజారి గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు బి.నరసింహ్మా,ఆనంద్ తదితరులు శ్రీభాగ్య నగర్ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేశ సమైక్యత కాపాడాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చలికాలంలో జాగ్రత్త వహించాలి

**కొల్చారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రమేష్**

**కొల్చారం,నవంబర్ 26(సూర్యరేఖ)** ఉదయం 8గంటల వరకు సైతం పొగమంచు వీడడం లేదు.చలిగాలుల ప్రభావంతో రాత్రితో పాటు పగటి ఉష్ణోగ్రతలు సైతం పడిపోతున్నాయి. సాయంత్రం 5గంటల నుంచి ఉష్ణోగ్రతలు క్రమక్రమంగా తగ్గుతూ తెల్లవారుజామున 3గంటల వరకు అత్యల్ప స్థాయికి చేరుకుంటున్నాయి.సాధారణంగా పగటిపూట ఉష్ణోగ్రతలు 30నుంచి 40డిగ్రీలు ఉండాల్సి ఉండగా 15 నుంచి 20డిగ్రీలకు తగ్గుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రత మరీ తక్కువగా నమోదవుతునన్నది.ముందస్తు జాగ్రత్తలతోనే ఉపశమనం లభిస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నారులకు జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,చలి బారిన పడకుండా స్వెటర్లు తొడిగించాలని,వేడి నీటితో స్నానం చేయించాలని దూర ప్రయాణాలు తగ్గించుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.గుండె సంబంధ వ్యాధులున్న వారు, గుండె ఆపరేషన్ చేయించుకున్న వారు వాకింగ్ జోలికి వెళ్లొద్దని,చలికాలంలో ఎక్కువగా తిరిగితే రక్తనాళాలు గడ్డ కట్టి గుండెపోటు వచ్చే అవకాశాలు ఉన్నాయని,బీపీ,షుగర్ ఉన్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని,ఆస్తమా ఉన్న వారు నిత్యం వాడే మందులను అందుబాటులో ఉంచుకోవాలని, చల్లగాలి తగలకుండా చూసుకోవాలని,చర్మం పొడిబారకుండా ఉండేందుకు గ్లిజరిన్ సబ్బులను వాడాలని వైద్యులు సూచిస్తున్నారు.

**-చలికాలంలో కీళ్లనొప్పులు..**

చలికాలంలో ఉదయం లేవగానే కొందరిలో ఒళ్లు,కీళ్ల నొప్పులు ఎక్కువగా ఉంటాయి.కాళ్లు, చేతులకు అవసరమైన రక్తం సరఫరా కాకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తుతుందని వైద్యులు చెబుతున్నారు. చలికాలంలో ఊపిరితిత్తులు,గుండె వంటి భాగాలకు ఎక్కువగా రక్త సరఫరా జరుగుతుంది.కాళ్లు, చేతులు,భుజాలు,కీళ్లకు తగినంత రక్తం సరఫరా కాదు.ఫలితంగా కీళ్లు బిగుసుకుపోయి నొప్పి వస్తాయి.అంతే కాకుండా శీతాకాలంలో చాలామంది చలికి భయపడి ఎక్కువగా ఇంట్లోనే ఉండటానికి ఆసక్తి చూపుతారు.ఇంట్లోనే కదలకుండా కూర్చోవడం, పడుకొని ఉండడం వల్ల కీళ్లకు, ఎముకలకు దన్నుగా నిలిచే కండరాలు,కండర బంధనాలూ బిగుసుకుంటాయి.ఇది మోకాళ్లు ఇతర భాగాల్లో నొప్పులకు కారణమవుతుంది.

**-ఉపశమనం..**

ఉదయం లేవగానే కాళ్లూ చేతులూ ఆడించాలి. ఇంటిలోనైనా కనీసం అరగంట సేపు వ్యాయామం



చేయాలి.తగినంత నీరు తాగాలి.దీని వల్ల కీళ్లు తేలికగా కదలడానికి అవకాశం ఉంటుంది.కీళ్ల నొప్పులకు మందులను వాడుతుంటే నిర్లక్ష్యం చేయకుండా కొనసాగించాలి.గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి.చేతికి గ్లౌజులు,పాదాలకు సాక్స్‌లు వేసుకోవాలి.

**-వింటర్ వాకింగ్‌తో ప్రయోజనాలు..**

మంచి ఆరోగ్యం కోసం ప్రతి రోజూ వాకింగ్ చేయడం చాలా మంచిది.అయితే వాకింగ్ కాస్త వేగంగా ఉంటే ఆరోగ్యానికి మరింత మంచిది. శీతాకాలం వల్ల చాలా మంది వాకింగ్‌ను అశ్రద్ధ చేస్తుంటారు.అలా చేయకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకొని వింటర్‌లోనూ వాకింగ్ చేస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని చెబుతున్నారు.

**-పొగమంచుతో జాగ్రత్త..**

ప్రస్తుతం రోడ్లపై పొగమంచు కమ్ముకోవడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు.ఈమేరకు రవాణాశాఖ అధికారులు తగు సూచనలు సలహాలు అందిస్తున్నారు. వాహనం ముందు,వెనుక రేడియం స్టిక్కర్ అంటించుకోవాలని, సిగ్నల్ లైట్లు సరిగా పనిచేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలని ముందున్న వాహనాలు కనిపించవు కాబట్టి గంటకు 40కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో వెళ్లొద్దని,లోభీమ్ లైట్లు వాడాలని,పొగమంచు ఉన్నప్పుడు ఫాగ్ లైట్లు వాడడం వల్ల 25మీటర్లు స్పష్టంగా చూడొచ్చని రోడ్డు,ట్రాన్స్‌పోర్టు అధికారులు స్పష్టం చేస్తున్నారు.

**-ఈ ఫలాలతో ప్రయోజనం..**

మిగితా సీజన్ల కంటే శీతాకాలంలోనే జలుబు,ఫ్లూ వంటి శ్వాసకోశ సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఇంట్లోనే ఒకరి నుంచి మరొకరికి ఇవి వ్యాపిస్తాయి.ఈ సీజన్‌లో మనకు లభించే కొన్ని పండ్లను తీసుకుంటే రోగ నిరోధక శక్తి మరింత పెరుగుతుంది.అలాగే అనేక ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి.

**-ఆస్తమా బాధితులకు ఆహార సూచనలు..**

మిగిలిన సీజన్‌లతో పోలిస్తే శీతాకాలంలో ఆస్తమా రోగులు కాస్త జాగ్రత్తగా ఉండాలి.చలి వాతావరణం, శీతల గాలులతో ఆస్తమా లక్షణాలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంటుంది.దీని వల్ల ఊపిరి తీసుకోవడం కొన్నిసార్లు చాలా ఇబ్బందిగా మారుతుంది.అలాగే ఈసీజన్‌లో కొన్ని ఆహార పదార్థాలను కూడా వీరు దూరంగా ఉంచడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**ఐస్‌క్రీం,కూల్‌డ్రింక్స్ వంటి చల్లని పదార్థాలకు దూరంగా ఉండాలి..**

పాలు, ఇతర డైరీ ఉత్పత్తుల కారణంగా ఆస్తమా పేషంట్లలో వ్యాధి లక్షణాలు తీవ్రమవుతాయి.ఆస్తమా పేషెంట్స్ టీ/కాఫీ తాగకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.ఇవి ఎక్కువగా తీసుకుంటే గ్యాస్ట్రిక్ సమస్యలు తలెత్తవచ్చని కొన్ని పరిశోధనల్లో తేలింది.వాల్‌నట్స్, పిస్తా వంటివి తినడం వల్ల ఆస్తమా మరింత తీవ్రమవుతుందని నిపుణులు అంటున్నారు.ఈ నట్స్‌లో కొన్ని పదార్థాలు ఆస్తమా లక్షణాలను ప్రేరేపిస్తాయట.అందుకే ఆస్తమా పేషెంట్స్ చలికాలంలో డ్రైఫ్రూట్స్ తినే ముందు డాక్టర్ సలహాతీసుకోవాలి.విటమిన్-సీ ఎక్కువగాఉండే నారింజ,బత్తాయి లాంటి పండ్లను తింటే రోగ నిరోధక వ్యవస్థ మరింత బలోపేతమవుతుంది.అలాగే జలుబు,ఫ్లూనుంచి ఉపశమనం పొందవచ్చు..యూపిల్‌లో ఉండే పీచు పదార్థాలు,విటమిన్లు, మినరల్స్ మన జీర్ణ వ్యవస్థకు మరింత మేలు చేస్తాయి..అరటి మనకు తక్కువ ధరలో లభించే ఫలం.దీనిలో ఉండే పొటాషియంతో మన ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.అలాగే తక్షణ శక్తిని అందిస్తుంది. కివీ పండ్లు,స్ట్రాబెర్రీ,బ్లూబెర్రీ ఫలాల్లో యాంటీ ఆక్సిడెంట్లు,విటమిన్లు,ఫైబర్ పుష్కలంగా ఉంటాయి.ఇవి ఈ సీజన్‌లో వచ్చే పలు రకాల ఫ్లూల నుంచి రక్షణ కల్పించడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.దానిమ్మ, ద్రాక్ష పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి

**-జాగ్రత్తలు తప్పనిసరి..**

చలికాలంలో ముందస్తు జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి.ఉష్ణోగ్రతలు తగ్గుతున్న కొద్దీ వాతావరణ మార్పులతో వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా అన్ని పీహెచ్‌సీలు అందుబాటులో ఉన్నాయి.ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులను చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.పిల్లలకు గోరువెచ్చని నీటినే తాగించాలి. ఐక్రీంలు కూల్‌డ్రింక్స్ ఇవ్వొద్దు,జంక్‌ఫుడ్,కొలెస్ట్రాల్ పెంచే ఆహారాలకు దూరంగా ఉండాలి.చలికాలంలో ఎక్కువగా గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది ధూమపానం,మద్యపానం,మాంసానికి దూరంగా ఉండాలి.20ఏళ్లు దాటిన వారు లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్ చేయించుకోవాలి.రోజూ వ్యాయమం తప్పనిసరి.కొల్చారం మండల వైద్యాధికారి డాక్టర్ రమేష్,

# కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**సంయుక్త కిసాన్ మోర్చానాయకుల డిమాండ్..**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్26 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం సంయుక్తా కిసాన్ మోర్చా(ఎస్ కె ఎం)ఆధ్వర్యంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్ )జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాద గిరి,తెలంగాణ రైతు సంఘం(ఏఐకెఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్యగౌడ్,ల అధ్యక్షతన సంయుక్త కిసాన్ మోర్చాజాతీయ కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల రైతు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య వక్తలుగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ సలీం మాట్లాడుతూ...సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్.కె ఎం) జాతీయ కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నవంబర్ 26న రైతు ప్రదర్శనలు ధర్నాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం సయుక్తా కిసాన్ మోర్చానాయకులకు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ రైతాంగానికి క్షమాపణ చెప్తూ రైతుల సమస్యల పరిష్కారానికై ఇచ్చిన రాతపూర్వక హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ సిఫారాసుల కనుగొనంగా రైతులు పండించిన అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు(సి2 50 శాతం) గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలి, )విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలి.



దేశవ్యాప్తంగా రైతులు వ్యవసాయ కార్మికులకు సమగ్రరుణ మాఫీ పథకాన్ని ప్రకటించాలి.మైక్రో ఫైనాన్స్ వడ్డీ రేటును నియంత్రించి రుణ గ్రహీతలను చట్టవిరుద్ధంగా వేధించి దోపిడీకి గురి చేసే మైక్రో ఫైనాన్స్ లపై చట్టమైన చర్యలు తీసుకోవాలి. రైతులకు వడ్డీ రుణాలు ఇచ్చుటకై ఆర్బిఐ మిగులను నాబార్డ్ సంస్థకు బదిలీ చేయాలి. భారతదేశపై అమెరికా50 శాతంవాణిజ్య సుంకాన్ని రద్ద చేయాలి,పాడి పరిశ్రమ స్వేచ్ఛ వాణిజ్యని రద్దుచేసి భారతదేశానికి ఇతర దేశాల నుండి దిగుమతి సుంఖాన్ని11 శాతం ఎత్తివేయడాన్ని వెనక్కితీసుకోవాలి.రైతులు పండిస్తున్న అన్ని పంటలకు మద్దతు ధరలు అమలు అయ్యేటట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి. ముఖ్యంగా వరి కొనుగోలు కేంద్రాలలో రైతాంగానికి గన్ని బ్యాగులు ఇవ్వకుండా రైతు వరికోత అనంతరం ధా న్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని నిబంధనలవల్ల రైతాంగానికి అదనపు భారంపడుతుంది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్,ప్రశాంత్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండ నరసింహులు నారాయణ పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ ఉపాధ్యక్షులు మహేష్,హాజీ మలంగ్, సిఐటియు జిల్లా అధ్యక్షకార్య దర్శులు గోవింద రాజ్, బలరాం, టియుసిఐ జిల్లా ఉపాదక్ష, కార్యదర్శులు నరసింహులు,బోయిన్పల్లి రాము అరుణోదయ జిల్లా కార్యద ర్శి అంజి తాయప్ప విజయ్ బాబు,ప్రకాష్, పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయికుమార్,జిల్లా కార్యదర్శి మహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్,భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానంలో కొబ్బరికాయలు,పూజా సామాగ్రి దుకాణం వేలంపాట..

**రూ.16 వేలకు దక్కించుకున్న ఊర్మిళ**



**ఉప్పల్,నవంబర్26(సూర్యరేఖ)** ఉప్పల్ వెలుగుగుట్ట శ్రీమల్లిఖార్జున స్వామి దేవస్థానంలో బుధవారం ఉదయం 2026 సంవత్సరానికి కొబ్బరికాయలు,పూజా సామాగ్రి అమ్ముకొనుటకు హక్కులైసెన్సు కొరకు ఉదయం 11:00 గంటలకు ఆలయ ప్రాంగణంలో బహిరంగవేలం ఈవో పెద్దిగారు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వేలం పాటలో సంబంధించిన షరతులను సమ్మతిని తెలుపుతూ సంతకము చేసిన డిపాజిట్ చెల్లించి వేలంపాటలో ఏడు మంది పాల్గొన్నారు.వేలం పాటలు ఏడుగురు పాల్గొనగా టి. ఊర్మిళ అనే మహిళ 16వేలకు హెచ్చుపాట పాడి దక్కించుకున్నారు.హక్కుకాలపరిమితి(లైసెన్స్) 01-01-2026 నుండి 31-12-2026వరకు ఉంటుందని ఈ.వో.పెద్దిగారు శ్రీకాంత్ తెలిపారు. హక్కుపొందిన దుకాణదారు ధరల బోర్డు (2)తయారు చేసి దేవస్థానంలో ఉంచాల్సి ఉంటుందన్నారు.దేవస్థానం వారు నిర్ణయించిన ప్రదేశములోనే సదరు దుకాణము నిర్వహించాలని, కాలపరిమితి ముగిసిన పిమ్మట సదురు దుకాణం ఖాళీ చేసి దేవస్థానానికి అప్పగించాలని ఆలయ ఈ.వో.పెద్దిగారి శ్రీకాంత్ వెల్లడించారు.

## సైబర్ నేరాలు మాదకద్రవ్యాలపై ప్రజలకు అవగాహన..

**రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్..**



**నిజాంపేట,నవంబర్26(సూర్యరేఖ)** సైబర్ నేరాలు మదకద్రవ్యాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్ అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో బుధవారం ప్రజలతో ఆయన మాట్లాడుతూ...యువత ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లలో ఆడుతూ డబ్బులు పోగొట్టుకొని జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారో గమనించాలని వారి కెరియర్ పై దృష్టి సారించాలని తెలిపారు.గ్రామాలలో ఎవరైనా మాదగద్రవ్యాలు అమ్మినట్లయితే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్,పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను సంరక్షించాలి..

**హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**




**రాజేంద్రనగర్,నవంబర్26(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని చెరువులను సంరక్షించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి ఊర చెరువు,నూర్ మహమ్మద్ కుంట,శిలాన్ చెరువు,బాబుల్ రెడ్డినగర్ లోని నర్సాబాయికుంటలు,పిల్లర్ నెంబర్302 వద్దగల కాటేదాన్ సర్వేనెంబర్ 115ప్రభుత్వ భూమి కబ్జాలపై హైడ్రా కమిషనర్ ను మాజీ ఎంపీ,తెలంగాణ జాగృతి సమితి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బుధవారం జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జనంబాటలో స్థానిక నాయకులు రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శివరాంపల్లి గ్రామంలో ఊర చెరువు,శిలాన్ చెరువు,నూర్ మహమ్మద్ కుంట కబ్జాలపై కవిత దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయమై హైడ్రా కమిషనర్ కు జాగృతి అధ్యక్షురాలు కవిత రాసిన లెటర్ ను జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి,చలసాని విష్ణుమూర్తి,నాగని ప్రకాష్,ఎర్ర శ్రీశైలం గౌడ్,శ్రీనివాస్ యాదవ్ లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు అందజేశారు.ఈ సందర్భంగా హైడ్రాక్ కమిషనర్ రంగనాథ్ తెలంగాణ జాగృతి సమితి నాయకులు రాజేంద్రనగర్ లోని చెరువులు,ప్రభుత్వ భూముల కబ్జాలపై ఇచ్చిన ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారని నాయకులు తెలిపారు.

# న్యూభరత్ నగర్ అభివృద్ధికి ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక ఫోకస్




**కాలనీలో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,నవంబర్ 26(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లోని న్యూభరత్ నగర్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలో వెంటనే రూ. 19 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. న్యూభరత్ నగర్ కాలనీలో బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డికాలనీ వాసులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. కాలనీలో త్వరలోనే సీసీ రోడ్లను సైతం నిర్మాణం చేపటనున్నట్లుగా ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇవే కాకుండా అభివృద్ధి పనులను చేపట్టి ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించనున్నట్టుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఈ వెనీల్ గౌడ్ ,ఏ. ఈ రాజ్ కుమార్,శానిటేషన్ డి. ఈ. సాయితరుణ్ న్యూభరత్ నగర్ కాలనీ అధ్యక్షులు జాజుల నాగేశ్వర్ గౌడ్,కడిగె శేఖర్,ఉపాధ్యక్షులు మెట్టు కనకారెడ్డి,సల్లాప్రభాకర్ రెడ్డి,వేముల దుర్గారెడ్డి జాయింట్ సెక్రెటరీ దోమకొండ నరసింహులు ఆర్గనైజర్ సెక్రెటరీ కూశంగళ రవి ముదిరాజ్,హరి శంకర్,సుందర్ రావు సోమచారి,కల్చరల్ సెక్రెటరీ విగ్రహాల శ్రీకాంత్ చారి ఆలయ కమిటీ అధ్యక్షులు పగడాల వెంకటేష్ యాదవ్ పంగ నరసింహారెడ్డి అన్నపురెడ్డి వెంకటరెడ్డి వెంకటయ్య సురేష్ గౌడ్ నరసింహచారి సుందర్ రావు గౌరిశెట్టి చంద్రశేఖర్ మిశ్రీలాల్, గోందు కైలా కృష్ణారెడ్డి సల్ల ప్రతాప్ రెడ్డి,పూస నర్సిములు,న్యూభారత్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ లో నూతన రోడ్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు




**ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్**

**ఉప్పల్,నవంబర్26(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ లోని మధురానగర్,గణేష్ నగర్,వాసవినగర్,వెంకట్ రెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో గుంతల రోడ్ల సమస్య పరిష్కారానికి తగు చర్యలు,నూతన రోడ్ల ఏర్పాటుకు తీసుకుంటు న్నామని ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పేర్కొన్నారు. ఈ మేరకు పలువురు స్థానికులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు
ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... హబ్సిగూడ పరిధిలోని పురాతన రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీనిపై స్థానిక ఎ.ఇ. సాయికిరణ్,సూపర్వైజర్ రమేష్,లకు రోడ్ల గురించి వివరించినట్లు తెలిపారు. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మధురానగర్ కాలనీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,నరసింహయాదవ్, ప్రధాన కార్యదర్శి జగదీష్ అశోక్రెడ్డి వెంకట్రెడ్డినగర్ కాలనీనేతలు యాకాంతరావు రవీందర్ వేణు, శోభన్ శారధ ఆకుల సురేష్ రఘుపటేల్ వాసవి నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాసాచారి కిషోర్ ప్రకాష్ రాజేష్ నారాయణ రెడ్డి సిద్ధులు,గణేష్, సంతోష్ శిరీష వెంకటేష్ రాంరెడ్డినగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి రాకేష్ భాను రాములు నవీన్ వెంకటేష్ పాల్గొన్నారు.

# భూనిర్వాసితులతో ముఖాముఖి అయిన రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్26 (సూర్యరేఖ)** ప్రియదర్శిని జూరాల,సంగం బండ,భూత్పూర్ రిజర్వాయర్ల భూ,నిర్వాసితులతో తెలంగాణ రాష్ట్ర భారీనీటిపారుదల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,రాష్ట్ర క్రీడ పశుసంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరిలు ముఖాముఖి అయ్యారు. బుధవారం మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ...భూమి నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భూములు కోల్పోయినరైతులకు నష్ట పరిహారం ఇచ్చి ప్రభుత్వం అన్ని



రకాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. రైతులు తాము పడుతున్న ఇబ్బందులను మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకురాగా ఈ విషయాలను ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించారు. రైతులు అధైర్య పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం



ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉంటుందని వారికి భరోసానిచ్చారు. హైదరా బాద్ నుంచి హెలికాప్టర్ లో వచ్చిన మంత్రులు సంగం బండ,భూత్పూర్ రిజర్వాయర్లను అలాగే జూరాల బ్యాక్ వాటర్ని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు.

# జలమండలిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**పాల్గొన్న ఈడీ మయాంక్ మిట్టల్**

**ఖైరతాబాద్,నవంబర్26(సూర్యరేఖ)** రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహనను కలిగి ఉండాలని జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ అన్నారు. బుధవారం జలమండలిలో రాజ్యాంగ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఈడీ మయాంక్ మిట్టల్ హాజర య్యారు. పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ రాజ్యాంగ ప్రవేశికను చదివి అధికారులు, ఉద్యోగులతో రాజ్యాంగం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉంటామని, పరిర క్షణకు కృషి చేస్తామని ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఈడీ మయాంక్ మిట్టల్ మా ట్లాడుతూ. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు కృషి ేయాలని,రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించడా



నికి పాటు పడాలని తెలిపారు. రాజ్యాంగ ఔన్న త్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి సీజీఎంలు జీఎంలు,ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## వీరనారి అంక్షా రెడ్డి..

**ఒక మహిళా శక్తిగా అంక్షారెడ్డి మరింత ఎదగాలని ఆకాంక్ష..**
**సీనియర్ నాయకుడు బుడ్డ భాగ్యరాజ్**
**వెల్లివిరిసిన అభినందనలు..**



**మెదక్,నవంబర్26(సూర్యరేఖ)** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన ఆంక్షారెడ్డిని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుడ్డ భాగ్యరాజ్ బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాగ్యరాజ్ మాట్లాడుతూ...మహిళల నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యమిస్తుందని,ఆ దిశగా అంక్షారెడ్డి వంటి ధైర్యవంతమైన నాయకులు పార్టీకి బలం చేకూరుస్తారని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు అంక్షారెడ్డి పోషిస్తున్న పాత్ర ఆదర్శప్రాయమని,ఆమె కొత్త పదవిలో ప్రజలకు మరింత చేరువవుతూ సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాచారం గుట్ట చైర్మన్ రవీందర్ గుప్తా,బాలేష్ గుప్తా,సిఆర్ జానకిరాములు, ఆశాజ్యోతి మల్లేశం,సిద్ధి రాములు,లంబు వెంకటేష్, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## ఏడీఈగా పదోన్నతి పొందిన ఏఈ రవీందర్

**ఘనంగా సన్మానించిన యూనియన్ నాయకులు**



**రాజేంద్రనగర్,నవంబర్26(సూర్యరేఖ)** విద్యుత్ విభాగంలో ఉన్న పని చేస్తూ పదోన్నతి పొందిన రవీందర్ చారిని విద్యుత్ హెచ్-82 యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలో గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న రవీందర్ చారి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా పదోన్నతి పొందారు. బుధవారం ఏడిఈగా పదోన్నతి పొందిన రవీందర్ ను గగన్ పహాడ్ సెక్షన్ కార్యాలయంలో హెచ్ -82యూనియన్ రాజేంద్రనగర్ సర్కిల్ ప్రెసిడెంట్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. రవీందర్ను సన్మానించిన వారిలో రాజేంద్రనగర్ డివిజన్ ప్రెసిడెంట్ అనిల్,డివిజన్ సెక్రెటరీ సిద్ధులు,కార్యదర్శులు రాములు,సురేష్,రత్నాకర్,సుదీర్ తదితరులు ఉన్నారు.

## చిలుకానగర్ లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం..

**రాజ్యాంగ పీఠికను ప్రమాణం చేయించిన బిజెపి నేత దేవసాని బాలచందర్**

**ఉప్పల్,నవంబర్26 (సూర్యరేఖ)** రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకొని చిలు కా నగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ ల విగ్రహాలకు ఉప్పల్ నియోజక వర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ పూల మాలలు వేసి నివాళులర్పించి భారత రాజ్యాంగ దినోత్సవం వర్ధిల్లాలని తెలియజేస్తూ భార త రాజ్యాంగ పీఠికను అందరి



చేత ప్రమాణం చేస్తూ చదివించారు. ఈ సందర్భంగా బాలచందర్ మాట్లాడుతూ... రాజ్యాంగం అంటే అది పరిపాలనకు సంబంధించిన నియమాల పుస్తకం కాదని,అది న్యాయం, సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం,వంటి విలువైన మార్గదర్శకాలు అందించిన అతి పవిత్రమైన గ్రంథమని,మన దేశం అనేక భాషలు మతాలు సంస్కృతులు వర్గాలతో ఒక్కటిగా నిలిపేందుకు కారణభూతం రాజ్యాంగమేనని తెలియజేశారు. మన రాజ్యాంగం పీడిత,సోషిత,వంచిత,అణగారిన, వెనుకబడిన వర్గాలకు హక్కులను ప్రసాదించడంతో పాటు పౌర విధులను, బాధ్యతలను, కర్తవ్యాలను కూడా తెలియజేసిందని అన్నారు. ప్రజాస్వామ్యం మనకు అందించిన అమూల్యమైన వారసత్వ నిధి భారత రాజ్యాంగమని దానిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి భారత పౌరుడి మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శామీర్పేట చంద్రయ్య,ఎస్సీ మోర్చా డివిజన్ అధ్యక్షులు దాసరి యాదగిరి,సంఘీ స్వామియాదవ్,బోడ విద్యాసాగర్, బాలకృష్ణ పెండెం నాగార్జున,పల్లె రాములు,డాక్టర్ అశోక్,ముత్యాల కృష్ణారెడ్డి షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులు రాములు,చింతల ఐలయ్య దానయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రాజీపడని సర్దార్ వల్లభాయ్ పటేల్ నిస్మరిస్తూ సమైక్య పాదయాత్ర







**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్ 26(సూర్యరేఖ)** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విశిష్ట సేవలను స్మరిస్తూ హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న భాగ్యలక్ష్మి ఆలయం చార్మినార్ వద్ద నుండి ప్రారంభమయిన పాదయాత్ర చార్మినార్ నుండి హైకోర్టు మీదుగా కులీ కుతుబ్ షా స్టేడియం వైపు సాగి చివరగా బేగంబజార్లోని ధర్తీ మాత ఆలయం భగత్ సింగ్ విగ్రహం వద్ద విజయవంతంగా ముగిసినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ ఎంపీ,జిల్లా కలెక్టర్,సౌత్ జోన్ డిసిపి,జిల్లా విద్యాధికారి తదితర ప్రభుత్వ యంత్రాంగం పాల్గొన్నది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా భారత దేశానికి ఆయన అందించిన విశిష్ట సేవలను స్మరిస్తూ కేంద్రం పాదయాత్రలను నిర్వహిస్తోందని,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నిలబడి హైదరాబాద్ను భారతదేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప జాతీయవాది మన సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు.దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ,దేశ భద్రత విషయాల్లో ఎప్పుడూ రాజీలేని పోరాటం చేసిన ఆయన్ను ప్రతిఒక్కరు గుర్తు పెట్టుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ జిల్లా అధ్యక్షులు టి.ఉమా మహేందర్,కార్పొంటర్లు శంకర్ యాదవ్ బోహిని దర్శన్,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శి ప్రభు పూజారి బిజెపి రాష్ట్ర,జిల్లా మండలల నాయకులు పాఠశాల కళాశాల విద్యార్థులు యువకులు మేధావులు ,వివిధ రాజకీయ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు







**మెదక్,నవంబర్ 26(సూర్యరేఖ)** మెదక్ కలెక్టరేట్ లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యతను వివరించి అధికారులు,సిబ్బంది భారత రాజ్యాంగం పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద,లౌకిక,ప్రజాస్వామ్య,గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని సూచించారు. కుల,మత,జాతీ,వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక ఆర్థిక రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు,బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,కలెక్టరేట్ ఏ.వో యూనస్ ,కలెక్టరేట్ పర్యవేక్షకులు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో పాల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెస్ట్ రూంల ప్రారంభం







**రాజేంద్రనగర్,నవంబర్26(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిల్ పరిధిలోని శివరాంపల్లి శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేయడం జరుగుతుందని పాల్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు పాల్ రెడ్డి రామిరెడ్డి అన్నారు.బుధవారం పాల్ రెడ్డి ఫౌండేషన్ పాఠశాలకు ఇచ్చిన రూ.6 లక్షల విరాళంతో ఫస్ట్ ఫ్లోర్ లోని రెస్ట్ రూములను నిర్మాణం చేశారు.ఈ మేరకు వారు పాల్గొని ప్రారంభించారు.అనంతరం ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ. మరిన్ని కార్యక్రమాలను ఫౌండేషన్ తరపున నిర్వహించడం జరుగుతుందని వివరించారు.అనంతరం ఫౌండేషన్ సభ్యులకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శాంతి పాల్ రెడ్డి,యాదగిరిరెడ్డి,రోటరీ క్లబ్ సభ్యులు సెక్రెటరీ శివాని తిబ్రే వాలా సభ్యులు సోనాలి సలూజ పాఠశాల సమితి అధ్యక్షులు పెండ్యాల చంద్రమోహన్, సమితి రాగిచెట్టి యాదిరెడ్డి సమితి సభ్యులు కందాడ జంగారెడ్డి,సమితి కోశాధి కారి శీల సంతోష్,సమితి సహకార దర్శి,గొట్టి అనిల్ పాఠశాల కార్య దర్శి సాంబ బిక్షపతి ప్రబంధకారని సభ్యులు పాఠశాల ప్రధానాచార్యులు కావలి శ్రీనివాస్, ఆచార్యుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ను మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..



**బుద్ధి చెప్పడం ఖాయం..**
**మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు**

**మణికొండ,నవంబర్26 (సూర్య రేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల ను నిండా మోసం చేసిందని మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు అన్నారు. రాష్ట్రంలో 12735 గ్రామాలకు గాను 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కల్లబొల్లి మాటలు మాట్లాడి ఇప్పుడు కనీసం గతం మాదిరి 27 శాతం రిజర్వేషన్ కూడా కేటాయించకపోవడం పై మండిపడ్డారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...కామారెడ్డి బిసి డిక్లరేషన్ ఇస్తామని చేసిన వాగ్దానాన్ని తుంగలో తొక్కి అందుకు విరుద్ధంగా కేవలం 17.08 శాతం బిసిలకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ బీసీలను వాడుకునే చర్యగా బిసిల పట్ల చేస్తున్న మోసపూరిత చర్యలో భాగముగా ప్రతిసారి చేసిన మోసం లాగానే ఈ సారి సైతం చేయాలని చూస్తున్నారన్నారు.అందుకే కేవలం 2176 గ్రామాలు మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు. పౌరుషం ఉన్న బీసీలు మీ చేతిలో కీలు బొమ్మలు కారని,బిసిల్ని మోసం చేసినందుకు గాను జవాబు చెప్పే సమయం వచ్చిందనీ,ఇప్పుడు కాంగ్రెస్ పన్నిన కుట్ర ప్రతిఫలంగా బీసీలందరు ఐక్యతతో కలసి కట్టుగా పనిచేస్తూ రాబోయే ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీని గట్టి దెబ్బ కొట్టాలన్నారు.దెబ్బకు దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ కావడం పక్కఅని,కసితో ఉన్న బిసిలందరూ కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తారని హెచ్చరించారు.

## మెదక్ ఎస్పీ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు..





**మెదక్,నవంబర్26 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ అపార కృషిని స్మరించుకుంటూ, కార్యక్రమంలో భాగంగా ఎస్పీ రాజ్యాంగ పీఠికను సిబ్బందితో కలసి పఠనం చేశారు.భారత రాజ్యాంగం ప్రపంచంలో అత్యంత బలమైన ప్రజాస్వామ్య రాజ్యాంగాలలో ఒకటిగా నిలిచిందని అందులో ప్రతిబింబించిన స్వేచ్ఛ,సమానత్వం న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలు ప్రతి పౌరుడు, ముఖ్యంగా పోలీసు సిబ్బంది నిబద్ధంగా పాటించాల్సినవని తెలిపారు.ప్రజల హక్కులను రక్షిస్తూ,చట్టాన్ని సమానంగా అమలు చేయడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని మరింత పెంచాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్,డీఎస్పీలు సుభాష్ చంద్ర బోస్, రంగానాయక్,సీఐలు కృష్ణమూర్తి,సందీప్ రెడ్డి, శైలేందర్,రామకృష్ణ,ఏఓ మణి,ఎస్ఐలు,సిబ్బంది ప్రముఖంగా పాల్గొన్నారు

## భారత రాజ్యాంగం మహెూన్నత మైనదన్ననవరతన్ ఇండోరియా..



**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్26(సూర్యరేఖ)**భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి శ్రీపరశురామ్ సేవా మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు నవరతన్ ఇండోరియా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నవరతన్ ఇండోరియా మాట్లాడుతూ... భారత రాజ్యాంగం మహెూన్నత మైనదని పేర్కొన్నారు.రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు,బాధ్యతలు పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు ప్రతి పౌరుడు కృషి చేయాలని నవరతన్ ఇండోరియా పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం ఒక విప్లవాత్మక లిఖిత గ్రంథం,ప్రత్యామ్నాయ భావజాలంతో కూడిన దేశ అభివృద్ధికి సంబంధించినదని,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూర్తి సమయాన్ని మేధస్సును రాజ్యాంగ రచనకై కేంద్రీకరించారని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం మన భారత దేశ రాజ్యాంగం అని భారత రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుని పై ఉందని నవరతన్ ఇండోరియా తెలిపారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం





రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**రాజేంద్రనగర్,నవంబర్26(సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి ఆర్డీఓలు ఎంపీడీఓలు,ఎంపీఓలతో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు.నియమ,నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పరచుకోవాలని ఎలాంటి వివాదాలు తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని,పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు పోస్టర్లను ప్రభుత్వ కార్యాలయాలు సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏదశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని మద్యం, డబ్బు పంపకాలు,ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు.ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ,ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు.బ్యాలెట్ బాక్సులు,ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ,ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు.తాగునీరు,టాయిలెట్స్,ఫర్నీచర్,విద్యుత్,లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు.సర్పంచ్,వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూనామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు.నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.నామినేషన్ల స్వీకరణ,స్క్రూటినీ ఉపసంహరణ పోలింగ్ కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తిపారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై,నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్,జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్,నోడల్ అధికారులు,ఆర్డీఓలు,ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# డిఫెన్స్ ఏవియేషన్ హబ్‌గా తెలంగాణను నిలిపేందుకు చొరవ







సీఎం రేవంత్ రెడ్డి
పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**శంషాబాద్,నవంబర్26(సూర్యరేఖ)** డిఫెన్స్ ఏవియేషన్ హబ్‌గా తెలంగాణను నిలిపేందుకు చొరవ చూపడం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.నగర శివారు శంషాబాద్‌లోని జీఎమ్మార్ ఏరోపార్క్‌లో ప్రపంచ ప్రఖ్యాత సఫ్రాన్ ఏరోస్పేస్ సంస్థ నెలకొల్పిన లీప్ ఇంజిన్ ఎమ్మార్వో ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అంతేకాకుండా ఎం88 ఎమ్మార్వో శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులు సఫ్రాన్ ఏరోస్పేస్ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.అంతేకాకుండా దేశంలో రక్షణ,వైమానిక రంగ బలోపేతానికి కీలకమైన ఈ ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు.సఫ్రాన్ ఎం88 మిలిటరీ ఇంజిన్ ఎమ్మార్వో కొరకు కూడా శంకుస్థాపన చేశామని,ఫ్రాన్స్ వెలుపల రాఫెల్ ఇంజిన్లకు అటువంటి మొదటి సదుప ఇండియన్ ఎయిర్ ఫోర్స్,ఇండియన్ నేవీ వేగంగా పెరుగుతున్న రాఫెల్ ఫ్లీట్ కు ఈ ఎమ్మార్వో సౌకర్యం మద్దతు ఇస్తుందని వివరించారు.డిఫెన్స్ ఏవియేషన్ హబ్‌గా తెలంగాణ తన ప్రత్యేకతను చాటుతోందని ముఖ్యమంత్రి వివరించారు.మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా హైదరాబాద్ బెంగళూరు డిఫెన్స్ తయారీ కారిడార్ మంజూరు చేయాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 8,9 తేదీల్లో జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానించారు.




# కలెక్టరేట్ లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**మెదక్,నవంబర్ 26(సూర్యరేఖ)** మెదక్ కలెక్టరేట్ లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యతను వివరించి అధికారులు,సిబ్బంది భారత రాజ్యాంగం పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య,గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని సూచించారు.



కుల,మత,జాతీ,వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక ఆర్థిక రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు,బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,కలెక్టరేట్ ఏ.వో యూనస్,కలెక్టరేట్ పర్యవేక్షకులు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## బెల్లంపల్లి చిన్నారి అయాన్ తాజ్ ఆదర్శసేవా మనసు..

పుట్టినరోజు వేడుకను సేవగా మలిచిన లీటిల్ స్టార్




**బెల్లంపల్లి,నవంబర్26 (సూర్యరేఖ)** బెల్లంపల్లి లీటిల్ స్టార్ అయాన్ తాజ్ పుట్టినరోజు సందర్భంగా అనగరంలోని యాచకులకు దుప్పట్లు పంపిణీ చేయడంతో హృదయాన్ని హత్తుకునే దృశ్యాలు చోటుచేసుకున్నాయి. పుట్టినరోజు నాడు హంగామా అర్భాటాలకు దూరంగా,సహాయానికి చేయూతనిచ్చే ఈ చిన్నారి సేవా గుణానికి పలువురు ప్రశంసలు కురిపించారు.చిన్న వయస్సులోనే ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం ఆనందదాయకమని,అయాన్ తాజ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు ఆశీస్సులు పలికారు. ఇలాంటి సేవా భావాన్ని చిన్నప్పటి నుంచే అలవాటు చేసిన వారి తల్లిదండ్రులుబెల్లంపల్లి బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్, 28వ వార్డు ఇంచార్జ్ అలీభాయ్ దంపతులు నజిమా స్థానికుల నుండి అభినందనలు అందుకున్నారు.అయాన్ తాజ్ చేసిన సేవా కార్యక్రమం బెల్లంపల్లిలో చిన్నారులకు స్ఫూర్తిగా నిలుస్తోందని ప్రజలు దీవిస్తున్నారు.

## వికలాంగులకు సొంత నిధులతో చంద్రన్న భరోసా ఉచిత ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్ల పంపిణీ చేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి.



**కామారెడ్డి,నవంబర్26(సూర్యరేఖ)** కామారెడ్డి మండల కేంద్రంలోని ఇస్రోజివాడి గ్రామానికి చెందిన షర్ఫుద్దీన్ వికలాంగులకు చంద్రన్న భరోసా ఉచిత ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు,ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ,పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ అంజయ్య,నిమ్మ విజయ్ రెడ్డి తాజా మాజీ కౌన్సిలర్లు ఊర్దొండ రవి,చాట్ల వంశీ, పంపరి శ్రీనివాస్,పిడుగు మమత సాయిబాబా శంకర్ రావు,గడ్డమీది మహేష్,మామిల్ల రమేష్,రవి పటేల్,రంగ రమేష్, నవీన్,యూత్ నాయకులు ఆబిద్ ఇమ్రాన్,బల్ల శ్రీనివాస్,కిరణ్, నర్సుల మహేష్,మున్నా శశి శ్రీకాంత్, హైమద్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం హిందువులపై కక్షను వీడి సర్వమతాలను సమానంగా చూడాలి..


GOVERNMENT OF TELANGANA
(Police Department)

Office of the
Dy. Commissioner of Police,
South East Zone, Hyderabad.

No. [illegible]/DCP/SEZ-Camp/Hyd/2025 Date: [illegible].11.2025

MEMO

Sub:- South East Zone – Hyderabad City Police – Growing hair and beard, wearing of civil dress (black dress), without boots by the Police personnel – Instructions issued - Regarding.

Ref:- 1. Head Office Memo No. HCP/M/M8/0218/2025, dt: - 12.06.2024.
2. Application of Sri S. Krishnakanth, Sub-Inspector of Police, Kanchanbagh Police Station, Hyderabad.

<<<>>>

Anent to the subject cited above, the Head Office vide reference 1st cited above has issued clear instructions stating that, no permission can be issued for growing hair and beard, wearing of civil dress (black dress) without shoes for religious purpose to any member of the disciplinary force like police, while on duty. If any police personnel desirous to observe "Deeksha" they can apply for leave to do so.

In view of the above 1st referred Head Office memo, your application vide reference 2nd cited cannot be considered favourably.

Hence, intimated for compliance of H.O circular scrupulously.

Addl. Dy. Commissioner of Police,
South East Zone, Hyderabad.
FAC, Dy. Commissioner of Police,
South East Zone, Hyderabad.

To:
Sri S. Krishnakanth, Sub-Inspector of Police, Kanchanbagh Police Station.

Copy to all the SHOs for information and taking necessary action in the matter.

Copy to the Inspector of Police, PCR SEZ, for information and taking necessary action in the matter.

Copy to all the Divisional ACsP of South East Zone, Hyderabad for information and necessary action.

Copy to the Addl. Dy. Commissioner of Police, South East Zone, Hyderabad for information.

**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్26(సూర్యరేఖ)** అయ్యప్ప మాలదారుడైన ఎస్ఐకి మెమో జారీ చేసిన పోలీస్ శాఖకు వ్యతిరేకంగా ఈనెల 27న ఉదయం 9 గంటలకు నిరసన కార్యక్రమం ఉంటుందని భారతీయ జనతా పార్టీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు జే.నిరంజన్ యదవ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జే.నిరంజన్ యదవ్ మాట్లాడుతూ...సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా కాంచన్బాగ్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న అయ్యప్ప మాలదారుడైన కృష్ణకాంత్ ఎస్ఐకి పోలీస్ శాఖ మెమోజారీ చేయడం ఒక్క వర్గంపై కక్ష పూరితంగా వ్యవహరించినట్టు ఉన్నదన్నారు. ప్రభుత్వం సర్వమతాలను సమానంగా చూడాలని,ఒక్క వర్గానికి ప్రార్థనలకు సమయం కేటాయించి హిందువులకు మెమోలు జారీచేయడం ఏమిటని ప్రశ్నించారు.అయ్యప్ప మాలదారుడైన ఎస్ఐకి మెమో జారీ చేసిన పోలీస్ శాఖకు వ్యతిరేకంగా సైదాబాద్ మెయిన్ రోడ్ వీరాంజనేయ దేవాలయం నుండి సౌత్ ఈస్ట్ డిసిపి కార్యాలయం వరకు నీరసం ర్యాలీ ఉంటుందని, ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,బిజెపి,బిజెపి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## కల్లూరు విద్యుత్ సబ్ ఇంజనీరుగా మహేందర్ బాధ్యతలు స్వీకరణ..



**ఖమ్మం,నవంబర్26(సూర్యరేఖ)** కల్లూరు సబ్ ఇంజనీర్ వెంకట్ బదిలీ అయ్యారు. బుధవారం కల్లూరు సబ్ ఇంజనీరుగా మహేందర్ బాధ్యతలు స్వీకరించారు.గతంలో మహబూబ్ నగర్ ఏఇగా పనిచేసి బదిలీపై కల్లూరు సబ్ ఇంజనీర్ గా బాధ్యత చేపట్టారు.వీరి స్వగ్రాహం కల్లూరు మండలం చెన్నూరుకు చెందినవారు,విద్యుత్తు సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# అత్తాపూర్ అంబియన్ ఫోర్ట్ కాలనీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి







**చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న అంబియన్ ఫోర్ట్ కాలనీవాసులు**

**రాజేంద్రనగర్,నవంబర్26(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ లో అక్రమ నిర్మాణాలపై స్థానికులు మండిపడుతున్నారు.ప్రధానంగా సర్కిల్ పరిధిలోని అంబియన్ ఫోర్ట్ కాలనీలో అక్రమ నిర్మాణాలు ఆందోళనకు దిగుతున్నారు.అక్రమ నిర్మాణాలు అడ్డదిడ్డ బహుళ అంతస్తుల భవనాలు..ఇది ఒకప్పటి అందమైన యాంబియన్స్ పోర్ట్ కాలనీ పరిస్థితి ఇదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో మొట్టమొదటి ఇల్లాలుగా ప్రసిద్ధికెక్కిన అత్తాపూర్ అంబియన్ స్పోర్ట్ కాలనీ క్రమంగా అక్రమ కట్టడాలకు నిలయంగా మారుతుంది.వాస్తవానికి 2003 సంవత్సరంలో ఏర్పాటు అయిన ఈ కాలనీలో ముందు ప్లాన్ ప్రకారం డూప్లెక్స్ భవనాలు మాత్రమే ఉండాలి.కానీ ఇటీవల కొందరు అడ్డదిడ్డంగా పౌలు అంతస్తుల భవనాలను నిర్మించడం మొదలు పెట్టారు. అనుమతి లేకుండానే అంతస్తులపై అంతస్తులు నిర్మాణాలు చేపడుతున్నారు.మూడు అంతస్తుల కోసం అనుమతి తీసుకొని ఆ ముసుగులో ఐదు అంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరైతే మరీ తెగించి జిహెచ్ఎంసి అనుమతి లేకపోయినా ఆకాశమే హద్దుగా కట్టడాలు చేపడుతున్నారు.జిహెచ్ఎంసి అనుమతులకు విరుద్ధంగా అక్రమంగా నిర్మాణం చేపడుతున్న అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని కాలనీవాసులు విమర్శిస్తున్నారు. ధనబలంతో తాము ఏమైనా చేయగలుగుతామని కొందరు సంపన్నులు ఇష్టారాజ్యాంగా వ్యవహరించడం వల్ల క్రమ పద్ధతిలో భవనాలు నిర్మించుకున్న వారికి కనీసం పార్కింగ్ జాగ కూడా లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనుమతి నియమించి నిర్మించడం చెరువులు కుంటల మాదిరిగా సంపుల ఏర్పాటు చేసుకోవడం వల్ల నీటి సరఫరా కూడా దెబ్బతింటుందని ఆందోళన వెల్లిబుచ్చారు. అధికారుల అలసత్వం వల్ల అక్రమ నిర్మాణదారులు రెచ్చిపోతున్నారని విచారం వ్యక్తం చేస్తున్నారు.జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం వీడి అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబియన్స్ పోర్ట్ వాసులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి

**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్26(సూర్యరేఖ)** రోడ్డు ప్రమాదాలు ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగిపోతున్నాయని,దానికి ముఖ్యకారణం రోడ్డు నియమాలు సరిగ్గా పాటించక పోవడమేనాని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలకు కారణం ఓవర్ స్పీడ్,మైనర్లు డ్రైవింగ్ చేయడం,తాగి వాహనాలు నడుపుతుండటంతో చాలా మంది ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.బైక్ లేదా కారు ఏదైనా వాహనాలు నడిపేటప్పుడు కచ్చితంగా జాగ్రత్తగా ఉండాలని,లేకపోతే జీవితాలను కోల్పోయే ప్రమాదం ఉందని అందుకే ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏ పనికి వెళ్లినా10 నిమిషాల ముందు వెళ్లాలని అన్నారు.మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం తీవ్రమైన నేరంగా చూడాలని,ఇది డ్రైవర్ ప్రాణాలను మాత్రమే కాకుండా రహదారిపై ఇతరులకు కూడా ముప్పును కలిగిస్తుందని అప్రాంతంగా ఉండాలని తెలిపారు.






**–మైలురాళ్లు వివిధ రంగులు,ఒక్కో రంగు వెనుక ఒక్కో కథ..**

మనం రోడ్డుమీద వెళ్తున్నప్పుడు చాలాచోట్ల మైలురాళ్లు కనిపిస్తాయని ఆరంగులకు అర్థాలను వివరించారు.మనం వెళ్లాల్సిన చోటు ఇంకా ఎంత దూరం ఉందో అవి సూచిస్తాయన్నారు.అయితే ఆ మైలురాళ్లు వివిధ రంగుల్లో ఉంటాయన్నారు.అవి ఒక్కోరంగు వెనుక ఒక్కోకథ ఉందని ఏ రంగు రాయి,ఏ అర్థాన్ని సూచిస్తుందో వివరించారు.మైలు రాయి పసుపురంగు ఉంటే అది నేషనల్ హైవే అర్థం అని,మైలురాయి ఆకుపచ్చరంగులో ఉంటే అది స్టేట్ హైవేని సూచిస్తుందని,నీలం లేదా నలుపు రంగులో ఉంటే డిస్ట్రిక్ట్ లేదా నగరంలోని రోడ్డు అని అర్థం అన్నారు,ఎరుపు లేదా ఆరెంజ్ రంగు మైలురాయి గ్రామీణ ప్రాంతాల రోడ్లను సూచిస్తాయని వెంకటేష్ యాదవ్ వివరించారు.

# నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి నవంబర్26 (సూర్యరేఖ)** జిల్లాలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు ఎంపీడీవో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ. పంచాయితీ ఎన్నికల లో భాగంగా రేపటి నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్,నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుదిజాబితా,పోస్టల్ బ్యాలెట్ పంపిణీ ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు,ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ,ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు.ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని,హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు.అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్ తయారీలో నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ రూ.50 కంటే తక్కువగా ఉండకూడదని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు.



## కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ అధ్యక్షులుగా నర్సోల్ల మహేష్.



**కామారెడ్డి,నవంబర్26(సూర్యరేఖ)** హైదరాబాద్ చంపాపేట్ స్టేట్ సేవాదళ్ కార్యాలయంలోని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్,స్టేట్ యంగ్ బ్రిగేడ్ స్టేట్ ప్రెసిడెంట్ తెల్ల శ్రావణ్,సేవాదళ్ యంగ్ బ్రిగెట్ వైస్ ప్రెసిడెంట్,నాగిరెడ్డి,ల చేతుల మీదుగా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్, అధ్యక్షులుగా నర్సోల్ల మహేష్ నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నర్సల్ల మహేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి యూత్ సభ్యులు,మున్ను, శశి అజీజ్ రమేష్ శ్రీకాంత్ మహేష్,తదితరులు ఉన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు...

**- పీఏసీఎస్ చైర్మన్ బాదే చంద్రం**
**- చైర్మెన్ ను సన్మానించిన పలువురు బిఆర్ఎస్ నాయకులు....**



**రామాయంపేట,నవంబర్26(సూర్య రేఖ)** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ బాదే చంద్రం స్పష్టం చేశారు.పీఏసీఎస్ చైర్మన్‌గా ఆయన తిరిగి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ చంద్రం మాట్లాడుతూ..రామాయంపేట పీఏసీఎస్ పాలకవర్గం పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగించకపోవడంతో,తాము హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు.పాలకవర్గం పదవీ కాలాన్ని పొడిగించాల్సిందిగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని,దీంతో తనతో పాటు పాలకవర్గం సభ్యులు ఈ నెల 19న తిరిగి బాధ్యతలు స్వీకరించినట్లు వివరించారు. ఇప్పటివరకు 1,20,000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని,మరో 60,000 క్వింటాళ్లు కొనుగోలు చేయాల్సి ఉందన్నారు.రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే,వాటిని తమ దృష్టికి తీసుకురావాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు నరేందర్, నగేష్, వెంకట్ గౌడ్ తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం..



**రామాయంపేట,నవంబర్26(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలోని మెదక్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బుధవారం అంబేద్కర్ యూత్ క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నేటికి 36 సంవత్సరాలు అవుతుందన్నారు. రాజ్యాంగం వల్లే స్త్రీలకు సమాన హక్కులు,కార్మికులకు సమాన పనికి సమాన వేతనం,ప్రతి పౌరుడికి ఓటు హక్కు వంటి ప్రాథమిక హక్కులు లభించాయన్నారు.వార్డు సభ్యులు మొదలుకొని రాష్ట్రపతి వరకు ఓటు హక్కు ద్వారానే ఎన్నుకోవాలని రాజ్యాంగంలో సెక్షన్,ఆర్టికల్ లో పొందుపరచడం జరిగిందన్నారు.రాజ్యాంగంలో పొందుపరచిన ఆర్టికల్ ప్రకారం ప్రతి ఒక్కరు తమ హక్కులను కాపాడుకునే విధంగా నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గావు సురేందర్,బైరం రమేష్,తోగరి బాలు,గావు కళ్యాణ్,కుందెన నాగరాజు,నవీన్,శివాజీ,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధం





**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్**
**జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు**
**ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాట్ల పరిశీలన..**

**మెదక్,నవంబర్26(సూర్యరేఖ)** రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పాపన్నపేట టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..27వ తేదీ ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామపంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపచేయాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా కూడా ప్రదర్శింపజేయాలని సూచించారు. నామినేషన్లు ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. 30వ తేదీన నామినేషన్లు పరిశీలన, డిసెంబర్ 1వ తేదీన అప్పీళ్లు,2వ తేదీన డిస్పోజల్, 3వ తేదీన ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్లు స్వీకరణకు 147 మంది రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు.ప్రతి రిటర్నింగ్ అధికారుల కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగుసెట్లు నామినేషన్ సెట్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్ లో ఖచ్చితంగా తేదీ సమయం క్రమ సంఖ్య నమోదు చేయాలని సూచించారు. నామినేషన్లలో అభ్యర్థి సంతకం ధ్రువీకరణ ప్రతిపాదకుని సంతకం ఉండాలని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు.ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు,ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు.ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని జోనల్, మండల ఆఫీసర్లు,ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ఎస్ టీ,ఎస్ఎస్ టీటీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ఎస్ టీ,ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో మొదటి రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు.కార్యక్రమంలో అన్ని మండలాల ఎంపీడీఓలు,తహసీల్దార్లు,ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లెకు మోడీ క్యాంటీన్ సేవలను చేరవేసే దిశగా అడ్వకేట్ నల్లుల సంగీత ఆధ్వర్యంలో ఉచిత 'మోడీ రథం' ప్రారంభం

**బెల్లంపల్లి,నవంబర్26(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రాంతంలో అడ్వకేట్ నల్లుల సంగీత ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మోడీ రథం ప్రారంభం అయింది.ప్రతి పల్లెలో మోడీ క్యాంటీన్ సేవలను విస్తరింపజేసి ప్రజలకు చేరువయ్యే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపింది.ప్రతి ఆదివారం మోడీ క్యాంటీన్ ద్వారా ఉచితంగా సేవలు అందజేసి ప్రజల్లో ఆర్థిక భారం తగ్గించాలన్న భావనతో ఈ రథాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.ఈ సందర్భంగా నల్లుల సంగీత మాట్లాడుతూ...బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, మోడీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు దేశాన్ని కొత్త దిశగా తీసుకెళ్తున్నాయని తెలిపారు. మోడీ నాయకత్వంపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం వల్లనే బీజేపీ బలంగా ఎదుగుతోందని అభివృద్ధికి మార్గం చూపగల ఏకైక పార్టీ బీజేపీనేనని ఆమె పేర్కొన్నారు.ప్రతి పల్లె,ప్రతి కుటుంబం వరకు సేవలు చేరాలని తన అభిలాష అని,పేదల సమస్యలను అర్థం చేసుకుని మోడీ క్యాంటీన్ సేవలను మరింత విస్తరించేందుకు తాను పనిచేస్తానని సంగీత స్పష్టం చేశారు.ప్రజల కోసం నిస్వార్థంగా సేవచేస్తున్న న్యాయవాదిగా







బీజేపీ నాయకురాలిగా ఆమె తీసుకుంటున్న అడుగులు ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు.అభివృద్ధి పట్ల బిజెపి చిత్తశుద్ధితో ఉందని బిజెపి నాయకులు ఈసారి ప్రతి ప్రతి పల్లెలో జెండా ఎగురవేస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు

# పున్న కైలాష్ నేత నల్గొండ డిసిసి అధ్యక్షులుగా ఎన్నికపట్ల అంబటి శ్రీనివాస్ నేత హర్షం

**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్26(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ నల్గొండ డిసిసి అధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమ కారుడు,బీసీ బిడ్డ పున్న కైలాష్ నేతను నియమించినందుకు తెలంగాణ పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ...పున్న కైలాష్ నేతపై తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కేసులు పెట్టిన జైలు జీవితం గడిపి రాష్ట్రం కోసం పోరాటాలు చేసి అదే ఉద్యమ పంథాలో 2014లో కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి పార్టీ ఇచ్చిన ప్రతి బాధ్యతను నెరవేరుస్తూ అన్ని ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం వివిధ హోదాల్లో పని చేయడం జరిగిందన్నారు.మునుగోడు నియోజకవర్గం నుంచి 2014 నుంచి జరిగిన ప్రతి ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగ పడ్డాడన్నారు.అయినా మొక్కవోని దీక్షతో రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తేవడానికి అహర్నిశలు శ్రమించాడని గుర్తు చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఆయన సేవలు గుర్తించిన హైకమాండ్ కాంగ్రెస్ టి.పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆశీర్వాదంతో ఒక బిసి బిడ్డకు నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఇది జీర్ణించుకొని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన అనుచరునికి డిసిసి అధ్యక్షుని పదవి రాలేదని కైలాష్ నేతపై కక్ష గట్టి హైకమాండ్ కి లేఖ రాయడం జరిగిందన్నారు.మేము తెలంగాణ పద్మశాలి యువజన రాష్ట్ర కార్యవర్గం పక్షాన మంత్రిని ప్రశ్నించారు.ఒక బీసీ పద్మశాలి బిడ్డకు అధిష్టానం పదవి ఇస్తే ఎందుకు జీర్ణించుకోలేక పోతున్నావని,నీకు బీసీల ఓట్లు అవసరం లేదా అని అంబటి ప్రశ్నించారు.ఎన్ని ఏండ్లు అయినా రెడ్డిలే ఉండాలా.!ఒక బీసీ నాయకునిగా ఎదగనీయరు.కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన నాయకులకు నువ్వు ఇచ్చే మర్యాద ఇదేనా అన్నారు.మీరు ఎన్ని సార్లు వ్యక్తిగతంగా తిట్టుకున్నా క్రమశిక్షణ చర్యలు ఉండవు కానీ ఒక బీసీ బిడ్డ బీసీల హక్కుల కోసం పోరాడితే అక్కసు వెళ్లగగ్గుతవా అని అన్నారు.ఎప్పుడిదో నాల్గెండ్ల కింద వీడియోని ఇప్పుడు బయటపెట్టి వైరల్ చేసి మానసికంగా, రాజకీయంగా బధనం చేయడానికి నీచ రాజకీయం చేస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖబడ్దార్ అంటూ పున్న కైలాసకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు.రాబోయే రోజులలో ఏ ఎలక్షన్లో నువ్వు పోటీ చేసిన బీసీలమంతా ఏకమై నిన్ను ఓడగోడతాం అని కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హెచ్చరించారు.ఇప్పటికైనా బీసీల మీద



నీకక్షపూరిత రాజకీయాలు పక్కకు పెట్టి పున్న కైలాస నేతకు సంపూర్ణ మద్దతు తెలియజేయాల్సిందిగా అంబటి శ్రీనివాస్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు ఘన విజయం సాధించాలి..



**రామయంపేట,నవంబర్26 (సూర్య రేఖ)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు మెట్టు గంగారం పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీలకు రిజర్వేషన్ వచ్చిన స్థానాలలో కాకుండా జనరల్ స్థానాల్లో కూడా బీసీ అభ్యర్థులు బలంగా పోటీ చేయాలన్నారు.జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థుల విజయం కోసం బీసీ సంక్షేమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ ఎన్నికల్లో కనీసం 65 శాతం సర్పంచ్ స్థానాలు బీసీ అభ్యర్థులు గెలవడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల్లో విజయం సాధించిన కొత్త సర్పంచులందరిని బీసీ జాతీయ మరియు రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిస్తామన్నారు. అలాగే జనరల్ స్థానాల్లో ఓసీ అభ్యర్థులు ఇద్దరు ముగ్గురుగా పోటీ చేసినా బీసీలు ఒకే అభ్యర్థిపై ఏకమై పోటీ చేయాలని అందుకు బీసీ సంఘం స్వయంగా గ్రామాలకు వెళ్లి అభ్యర్థుల మధ్య రాజీ కుదర్చడానికి సహకరిస్తుందన్నారు.బీసీ అభ్యర్థులందరూ కలిసికట్టుగా పనిచేస్తే విజయం ఖాయమన్నారు.అన్ని గ్రామాలలో బీసీ శ్రేణులు ఐక్యంగా నిలబడి అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ గౌరవాన్ని చాటాలి..

**రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్**





**రాజేంద్రనగర్,నవంబర్26 (సూర్యరేఖ)** భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ గౌరవాన్ని చాటాలని రాజ బహద్దూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ వ్యాఖ్యానించారు. నాడు ఎంతో మంది త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యం,రాజ్యంగమని వ్యాఖ్యానించారు.బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ పోలీస్ అకాడమీలోని రాణి రుద్రమదేవి ఆడిటోరియంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... రాజ్యాంగ కమిషన్ ఏర్పాటు చేసి ఇతర దేశాల రాజ్యాంగాల్లోని ముఖ్యమైన అంశాలు మన రాజ్యంగంలో పొందుపరచడం వల్లనే మనం ఈ స్థితిలో ఉన్నామని కొనియాడారు. ముఖ్యంగా లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు రాజ్యాంగాన్ని ఎల్లవేళల పాటిస్తూ, పీఠికలోని ప్రతి అంశాన్ని పరిరక్షిస్తూ ప్రజలకు అండగా నిలవాలని కోరారు.ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడటమే పోలీసుల ప్రాథమిక లక్షణమని చెప్పారు.అందుకే ట్రైనీ డీఎస్పీలు,ఇతర ఇన్ సర్వీస్ పోలీస్ అధికారులు రాజ్యంగాన్నీ ఎప్పుడూ తమ వెంటే పెట్టుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చేతన మాట్లాడుతూ. రాజ్యాంగ స్ఫూర్తిని ట్రైనీ ఆఫీసర్స్ కు వివరించారు.తర్వాత డిప్యూటీ డైరెక్టర్ కవిత రాజ్యాంగ పీఠికలోని అంశాలను చదివి అధికారులందరితో పాటిస్తామని ప్రమాణం చేయించారు.ఈ సమావేశంలో మురళీధర్,కవిత కేఆర్కే ప్రసాద్,మధుకర్ స్వామి,శ్రీరామమూర్తిలు అసిస్టెంట్ డైరెక్టర్లు వెంకట్రావ్, రమణ,భరత్,కె. ధనజ,డీఎస్పీలు,అకాడమీ సిబ్బంది,ట్రైనీ డీఎస్పీలు ఇన్ సర్వీస్ ట్రైనీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## తెలంగాణబార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలి..

**ప్రముఖ న్యాయవాది రాఘవులు**




**నారాయణఖేడ్,నవంబర్26(సూర్యరేఖ)**తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని నారాయణఖేడ్ బారాసోసియేషన్ సభ్యులను మంగళవారం సాయంత్రం కలవడం జరిగింది.ఈ సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నిరంజన్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి.ధనంజయ కులకర్ణి,నారాయణఖేడ్ బార్ అసోసియేషన్ సభ్యులు భోజిరెడ్డి,ఆనంద్ స్వరూప్ షేట్కార్,మారుతిరెడ్డి,డేనియల్,వినోద్ పటేల్, నారాయణఖేడ్ భారసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రేణు దేశాయ్ కొత్త సినిమా.. డైరెక్టర్ ఎవరంటే?

టాలీవుడ్ నటి రేణు దేశాయ్.. రవితేజ మూవీ టైగర్ నాగేశ్వరరావుతో రీ ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మరే సినిమాను ఇప్పటి వరకు ప్రకటించలేదు. ఇటీవల కొద్దికాలంగా ఆధ్యాత్మిక యాత్రలు చేస్తూ ఫోటోలను అభిమానులతో పంచుకుంటూ టచ్‌లో ఉంటోంది. అయితే తాజాగా మరో మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది రేణు దేశాయ్. పదహారు రోజుల పండుగ పేరుతో వస్తోన్న టాలీవుడ్ మూవీలో నటించనున్నట్లు సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఫన్ బిగిన్స్ అంటూ అనసూయతో ఉన్న ఫోటోను ఇన్‌స్టాలో పంచుకుంది . ఈ మూవీతో నంది అవార్డ్ విన్నర్ సాయి కృష్ణ దమ్మాలపాటి హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. 2008లో నితిన్ హీరోగా వచ్చిన ద్రోణ సినిమాలో నటనకు గానూ సాయికృష్ణ ఉత్తమ బాలనటుడిగా నంది అవార్డ్ అందుకున్నారు. ప్రముఖ సినీ నిర్మాత డీఎ?స్ రావు తనయుడిగా సినిమాల్లో అడుగుపెడుతున్నారు. ఈ మూవీలో గోపికా ఉద్యన్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమాకు సాయి కిరణ్ అడవి దర్శకత్వం వహిస్తున్నారు. డైరెక్టర్ గతంలో కేరింత, ఆపరేషన్ గోల్డ్ ఫిష్ లాంటి చిత్రాలను తెరకెక్కించాడు. సురేశ్ కుమార్ దేవత, హరిత దుద్దుకూరు, ప్రతిభ అడివి నిర్మిస్తున్నారు. అనూప్ రూబెన్స్ ఈ చిత్రానికి సంగీతమందించ నున్నారు. ఇందులో కృష్ణుడు, వెన్నెల కిషోర్, విష్ణు, అనసూయ భరద్వాజ్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

# ‘రాజాసాబ్’లో హీరోయిన్ ఛాన్స్ అలా వచ్చింది



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమాలో ఛాన్స్ అంటే ఎవరైనా ఎగిరి గంతేస్తారు. కానీ ఓ నటి మాత్రం.. హీరోయిన్ అవకాశం ఇవ్వడం కోసం ఫోన్ చేస్తే ప్రాంక్ అనుకుంది. తర్వాత ఎంక్వైరీ చేసి నమ్మకం తెచ్చుకుంది. ఈ మొత్తం విషయాన్ని స్వయంగానే సదరు నటి బయటపెట్టింది. ఆ మూవీ ‘రాజాసాబ్’ కాగా.. నటి పేరు రిద్ధి కుమార్. ఇంతకీ అసలేం జరిగింది? మహారాష్ట్రకు చెందిన రిద్ధి కుమార్.. ‘లవర్’ అనే తెలుగు సినిమాతోనే హీరోయిన్ అయింది. 2018లో వచ్చిన ఈ మూవీలో రాజ్ తరుణ్ హీరో. దీని తర్వాత మలయాళ, మరాఠీ భాషల్లో తలో మూవీ చేసింది గానీ పెద్దగా గుర్తింపు రాలేదు. 2022లో వచ్చిన ‘రాధేశ్యామ్’లో అతిథి పాత్రలో కనిపించింది. అనంతరం హిందీలో ఒకటి రెండు మూవీస్ చేసింది. ప్రస్తుతం ఈమె చేసిన ‘రాజాసాబ్’ విడుదలకు సిద్ధమవుతోంది. ఇందులో ముగ్గురు హీరోయిన్లలో ఒకరిగా రిద్ధి చేసింది. “రాజాసాబ్’ చిత్ర నిర్మాతల్లో ఒకరైన ఎస్కేన్.. నాకు ఓసారి కాల్ చేశారు. మేం ప్రభాస్‌తో ఓ సినిమా చేస్తున్నాం. నిన్ను హీరోయిన్‌గా అనుకుంటున్నాం అని చెప్పారు. మొదట ఇదంతా నేను నమ్మలేదు. ప్రాంక్ చేస్తున్నారేమో అనుకున్నా. మా మేనేజర్??ని ఫోన్ చేసి కనుక్కుంటే నిజమని క్లారిటీ వచ్చింది. తర్వాత లుక్ టెస్ట్, ఆడిషన్ చేసి నన్ను తీసుకున్నారు’ అని రిద్ధి కుమార్.. ‘రాజాసాబ్’లో అవకాశం ఎలా వచ్చిందో చెప్పుకొచ్చింది. ప్రభాస్ నటించిన ఈ ఫాంటసీ కామెడీ మూవీకి మారుతి దర్శకత్వం వహించారు. రిద్ధి కుమార్‌తో పాటు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. లెక్క ప్రకారం డిసెంబరు 5న థియేటర్లలోకి రావాలి. కానీ వాయిదా వేశారు. జనవరి 9న మూవీని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. రీసెంట్?గా తొలి పాట రిలీజ్ చేశారు. ఇందులో ప్రభాస్‌తో పాటు రిద్ధి కుమార్ కనిపించింది.

# పిశాచి 2లో న్యూడిటీ లేదు.. కానీ చాలా ఎరోటిక్ సీన్లుంటాయి ఆండ్రియా

కోలీవుడ్ డైరెక్టర్ మిస్కిన్ తెరకెక్కించిన హార్రర్ మూవీ పిశాచి బాక్సాఫీస్ వద్ద హిట్‌గా నిలిచింది. ఆ తర్వాత పలు భాషల్లో కూడా రీమేక్ అయింది. ప్రస్తుతం మిస్కిన్ ఈ బ్లాక్‌బస్టర్ సీక్వెల్‌పై పనిచేస్తున్నాడు. ఈ చిత్రంలో తమిళ నటి, గాయని ఆండ్రియా జెర్మియా లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సీక్వెల్ పలు ఆర్థికపరమైన చిక్కులతో ఆలస్యమవుతూ వస్తోంది. ఇదిలా ఉంటే పిశాచి 2లో న్యూడ్ కంటెంట్ ఉండబోతుందని నెట్టింట పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇదే విషయంపై క్లారిటీ ఇచ్చింది ఆండ్రియా. స్క్రిప్ట్ దశలో న్యూడిటి ఉండేది.. కానీ షూటింగ్ వరకు వచ్చే సరికి మిస్కిన్ సార్ ఆ పోర్షన్లను తీసేశారు. దానికి గల కారణమేంటనేది మాత్రం తనకు తెలియదని ఆండ్రియా చెప్పింది. పిశాచి 2లో న్యూడిటీ లేదు.. కానీ చాలా ఎరోటిక్ సీన్లుంటాయి. మిస్కిన్ సార్ ఈ సినిమాను మనుగడ (అస్తిత్వం)కోసం చేయడం లేదు. గతంలో ఆయన చాలా మంది పెద్ద హీరోలతో పనిచేశారు. అలాంటి డైరెక్టర్ ఓ పాత్ర కోసం నన్నేదైనా చేయాలని అడిగితే.. నేను ఆయన విజన్ నమ్మాలి. ఆయన ఉద్దేశం వేరే ఉంది. కొంతమంది నా స్కర్ట్‌ను కూడా కిందకి లాగమని అడిగారని చెప్పుకొచ్చింది. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ హార్రర్ చిత్రంలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కామియో రోల్‌లో నటిస్తుండగా.. పూర్ణ, సంతోష్ ప్రతాప్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. రాక్‌ఫోర్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై టీ మురుగనంథం నిర్మిస్తున్న ఈ చిత్రానికి కార్తీక్ రాజా సంగీతం అందిస్తున్నాడు. టాలీవుడ్ నిర్మాత దిల్ రాజు తెలుగు రాష్ట్రాల్లో థియాట్రికల్ రైట్స్‌ను సొంతం చేసుకున్నారు.



# మహిళల భద్రత కోసం ముందుకు వచ్చిన సమంత.. ఐరాసతో భాగస్వామ్యం



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ఇటీవల సినిమాలు తగ్గించి, హెల్త్, వెల్‌నెస్, వ్యక్తిగత శ్రేయస్సుపై ఎక్కువ శ్రద్ధ పెడుతుంది. అయితే సోషల్ సమస్యలపై స్పందించడంలో ఆమె ఎప్పుడూ ముందుంటారు. అయితే ఆన్‌లైన్ వేధింపులకి వ్యతిరేఖంగా సమంత ఐక్యరాజ్య సమితితో కలిసి పని చేయనున్నారు. తాజాగా మహిళలపై జరుగుతున్న ఆన్లైన్ వేధింపులను అరికట్టేందుకు సమంత మరోసారి సోషల్ స్పేస్‌లో బలమైన సందేశం ఇచ్చింది. యూఎన్ విమెన్ ఇండియా నిర్వహిస్తున్న %చీూ జుఇఎబంవ% క్యాంపెయిన్‌కు సమంత అంబాసడర్‌గా చేరారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు జరిగే ఈ 16 రోజుల కార్యక్రమం లక్ష్యం మహిళలపై హింసను నిర్మూలించడం, ముఖ్యంగా ఆన్లైన్‌లో పెరుగుతున్న వేధింపులను అరికట్టడం. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొనడం అవసరమని, అందరూ తనతో చేరాలని కోరుతూ సమంత ఒక శక్తివంతమైన అవేర్‌నెస్ వీడియోను షేర్ చేశారు. ఆ వీడియోలో సమంత మాట్లాడుతూ ..హింస అంటే మనం వీధుల్లో, ఇళ్లలో, వర్క్ ప్లేస్‌లో జరుగుతుందని అనుకుంటాం. కానీ ఇప్పుడు ఇది ఆన్లైన్‌లో విపరీతంగా పెరిగింది. ముగ్గురిలో ఒక మహిళ ఏదో ఒక రకమైన డిజిటల్ హింసను ఎదుర్కొంటోంది. ట్రోలింగ్ , వెంబడించడం, డీప్ ఫేక్‌లు, టాక్సిక్ కామెంట్స్%ౌ% ఇవన్నీ ఒక కామెంట్‌తో మొదలై ఒకరి జీవితాన్ని నాశనం చేసే స్థాయికి చేరుతాయి. చాలా మంది మహిళలు కెరీర్‌ను, కాన్ఫిడెన్స్‌ను కోల్పోయారు. ఆన్లైన్ అబ్యూస్‌ను జోక్‌గా చూడడం ఆపాలి. అప్పుడు మాత్రమే ఇంటర్నెట్ మహిళలకు సేఫ్‌గా మారుతుంది” అని స్పష్టం చేశారు. సమంత ఈసారి వ్యక్తిగత అనుభవాలను కూడా సూచించిందని అభిమానులు భావిస్తున్నారు. ఎందుకంటే గతంలో ఆమెపై వచ్చిన నెగిటివ్ కామెంట్స్, ఫేక్ న్యూస్, ఆన్లైన్ ట్రోలింగ్ ఆమె వ్యక్తిగత జీవితానికే కాదు తన ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపిన సంగతి తెలిసిందే. సమాజంలో నిజమైన మార్పు రావాలంటే ఇలాంటి ప్రజాదరణ ఉన్న స్టార్‌లు ముందుకు రావడం చాలా అవసరం. ఈ క్యాంపెయిన్‌తో సమంత మరోసారి ప్రతిభావంతమైన నటి మాత్రమే కాకుండా బాధ్యతాయుతమైన పౌరురాలిగా నిలిచారు.



# ఒక్క ఫ్లాప్ దెబ్బకు టాలీవుడ్‌కి రకుల్ దూరం!

రకుల్ ప్రీత్ సింగ్.. కొన్నేళ్ల ముందు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్. ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి స్టార్స్‌తో సినిమాలు చేసి హిట్స్ కొట్టింది. అలాంటిది ఉన్నట్లుండి సడన్‌గా మాయమైపోయింది. ప్రస్తుతానికైతే హిందీలో మాత్రమే మూవీస్ చేస్తోంది. రీసెంట్‌గా ఈమె నటించిన ‘దే దే ప్యార్ దే 2’ థియేటర్లలో రిలీజై హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. టాలీవుడ్‌లో హిట్స్, ఫ్లాప్ అందుకోవడం లాంటి విషయాల గురించి మాట్లాడింది. ‘తెలుగులో వరసగా 8-9 సినిమాలతో హిట్ కొట్టిన తర్వాత ‘స్పైడర్’ చేశా. ఇది నా కెరీర్‌లో తొలి ఫ్లాప్. మన అంచనాలు దెబ్బతిన్నప్పుడు ఎలా ఉంటుందో మొదటిసారి నాకు అర్థమైంది. చెప్పాలంటే చాలా భారంగా అనిపించింది. ఆ చిత్రం తర్వాత మానసికంగా కోలుకోవడానికి చాలా సమయం పట్టేసింది’ అని రకుల్ ప్రీత్ సింగ్ చెప్పింది. మహేశ్-మురుగదాస్ కాంబినేషన్‌లో వచ్చిన ఈ సినిమా 2017లో తెలుగు, తమిళంలో రిలీజైంది. ఫ్లాప్ అయింది. అయితే రకుల్.. ఇది తనకు తొలి ఫ్లాప్ అని చెప్పింది గానీ అంతకుముందే ఈమెకు టాలీవుడ్‌లో మూడు నాలుగు ఫెయిల్యూర్స్ పడ్డాయి. కానీ మహేశ్ మూవీనే తనకు మొదటి ఫ్లాప్ అ?న్నట్లు చెప్పుకొచ్చింది. మర్చిపోయిందా లేదంటే కావాలనే చెప్పిందా అనేది అర్థం కాలేదు. 2011లో ‘కెరటం’ అనే సినిమాతో రకుల్.. తెలుగులోకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ ఫ్లాప్. తర్వాత ‘వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్’ హిట్ అవడంతో తెలుగులో ఛాన్సులొచ్చాయి. అలా ‘రఫ్’ చేయగా ఇది ఫెయిలైంది. దీని తర్వాత చేసిన లౌక్యం, కరెంట్ తీగ, పండగ చేస్కో సక్సెస్ అయ్యాయి. అనంతరం చేసిన ‘కిక్ 2’ డిజాస్టర్ అయింది. తర్వాత చేసిన బ్రూస్ లీ యావరేజ్ అనిపించుకోగా.. నాన్నకు ప్రేమతో, సరైనోడు, ధ్రువ చిత్రాలు హిట్ అయ్యాయి. దీని తర్వాత చేసిన ‘విన్నర్’ ఫ్లాప్ అయింది. అనంతరం మళ్లీ రారండోయ్ వేడుక చూద్దాం, జయజానకి నాయక మళ్లీ ఆకట్టుకోగా.. తర్వాత చేసిన ‘స్పైడర్’ ఫ్లాప్ అయింది.

మహేశ్ సినిమా తర్వాత రకుల్ దాదాపు టాలీవుడ్‌కి దూరమైపోయింది. చివరగా ‘కొండపొలం’ అనే మూవీలో డీ గ్లామర్ రోల్ చేసింది గానీ వర్కౌట్ కాలేదు. వ్యక్తిగత విషయానికొస్తే.. బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీని పెళ్లి చేసుకుంది. ప్రస్తుతం ఓవైపు ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూనే మరోవైపు అప్పుడప్పుడు హిందీలో మూవీస్ చేస్తోంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,